ANDHRA BHOOMI Regd. No. 74003

31-7-61

ఉదయం ★★ Regd: A-394

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

110129

సంపుటి: 1 సంచిక: 298 :: సికిందరాబాద్, 31-7-1961 సోమవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

సెలవు

మహంకాళి జాతర కారణంగా నేడు (31వ తేది సోమవారం) మా కార్యాలయానికి సెలవు. మంగళవారం పత్రిక వెలువడదు పునర్దర్శనం బుధవారం.

జనరల్ మేనేజరు,
ఆంధ్ర భూమి.

ఈ సంవత్సరంలో ఇండియాలోని పోర్చుగీస్ వలసల విముక్తి

వలంటీర్ దళాలపై ప్రయాణ నిబంధనలు సడలించాలని అఖిలపక్ష సమావేశం అభ్యర్థన

ఆరేండ్లకుమించి ఎగువసభలలోనే సభ్యులుగా ఉంటున్న మంత్రులు

సాధారణ ఎన్నికలలో అభ్యర్థులుగా నిలబడాలని కాంగ్రెసు అధ్యక్షుని ఆదేశం

పాట్నా, జులై 30

రాజ్యసభలోగాని, శాసనపరిషత్తులోగాని ఆరేండ్లకు పైబడి సభ్యులుగా వుంటున్న మంత్రులు, ఉపమంత్రులు, దిగువ సభ సభ్యత్వముకై రానున్న జనరల్ ఎన్నికలలో అభ్యర్థులుగా నిలబడాలని ఆదేశిస్తూ కాంగ్రెసు అధ్యక్షుడు నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

ఈ ఆదేశానికి మినహాయింపు లేమైనా వుంటాయా అన్న ప్రశ్నకు "లేదు" అని స్పష్టంగా తేల్చి చెప్పారు. ప్రజలయెదుట నిలబడటానికి జనరల్ ఎన్నికలు వారందరికి ఒక అవకాశం. దాన్ని వారు ఎదుర్కొనాలివిందేనన్నారు.

ఒక కాంగ్రెసు అభ్యర్థి ఒకటి కంటే యెక్కువ నియోజకవర్గాలలో పోటీకి నిలబడటం గూడా సర్వసాధారణంగా జరగదు. ప్రత్యేక విశిష్ట సందర్భాలలో మాత్రమే యీ నియమం సడలించటం జరుగుతుందని వివరించారు.

మాజీ రాజాంతో, విపరీతమైన పరిస్థితులలో పోటీచేయవలసి వచ్చినందున ఒరిస్సా ముఖ్యమంత్రి బిజు యానంద పట్నాయక్, శ్రీ పవిత్ర మోహన ప్రధాన్ గారల విషయంలో రెండు నియోజకవర్గాలలో పోటీ చేయడాన్ని అంగీకరించటం జరిగిందన్నారు.

ఎన్నికలకు అభ్యర్థుల నియామకం విషయంలో అనుసరించే పరిస్థితిని వివరిస్తూ మండల, జిల్లా, రాష్ట్ర కాంగ్రెసు సంఘాలు, ప్రదేశ్ ఎన్నికల సంఘము, ఏ ఐ సి సి. పరిశీలకులు అంతా ఏకగ్రీవంగా గావించే శిఫారసుల విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకోదన్నారు.

అక్టోబరు వెలాఖరులోగా కాంగ్రెసుఅభ్యర్థుల నికర జాబితాలు ప్రకటితమౌతాయని గూడా శ్రీ సంజీవరెడ్డి తెల్పారు.

దోషద్వయం

న్యూఢిల్లీ, జులై 30

"బద్రకము, అధికార తత్పరం (యర్ర బర్రీ జాత్యం) అనేవి ప్రగతి సాధనకి అడ్డురాదంగా వున్న రెండు జబ్బులు. వాటిని ప్రభుత్వ సిబ్బంది అధిగమించి ప్రజా సమస్యలను చారవతోత్సరిత గతి అధికారులు పరిష్కరించి ప్రజాసంక్షేమానికి తోడ్పడాలని దేశవ్యవహారాల మంత్రి కేంద్ర సిబ్బందిని వారవారి శాఖల సంఘ సమావేశంలో ఉద్బోధించారు.

ఉస్మానియా సమ్మె విరమణ

విద్యార్థుల కార్యాచరణ సంఘం నిర్ణయం

హైదరాబాదు, జులై 30

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల కార్యాచరణ సంఘం సమ్మెను విరమించమని పిలుపు ఇచ్చిందని ఆ సంఘం అధ్యక్షుడు శ్రీ పి కృష్ణమూర్తి, కార్యదర్శి శ్రీ కె రాంరెడ్డి నేడు ప్రకటించారు.

సమ్మెను విరమించి తరగతులకు హాజరవమని అదిలాబాద్, నలొండ ఖమ్మం జిల్లాలలోని విద్యార్థులకు వారు విజ్ఞప్తిచేశారు.

అకమత్యంతో సంప్రతితంగావుండమని విద్యార్థులకు వారు హితవు చెప్పారు కొత్త పథకాలను అమలు చేసేందుకు గాను విశ్వవిద్యాలయానికి తగిన నిధులను ప్రభుత్వం సమకూర్చగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

సెప్టెంబర్ 1 నుంచి బియ్యం మిల్లుల మూసివేత

ప్రభుత్వం అనుసరిస్తున్న పన్నుల విధానానికి నిరసనగా యజమానుల చర్య

విజయవాడ, జులై 30

ఆంధ్రప్రదేశ్ బియ్యం మిల్లుల యజమానుల సంఘ సర్వ సభ్య సమావేశం నిన్నరాత్రి ఇక్కడ జరిగింది. సెప్టెంబర్ 1 నుంచి బియ్యం మిల్లులను మూసివేయాలని నిర్ణయించారు.

హాజరుపటిల ఆధారంగా పన్నులను నిర్ణయించి విధించే విధానానికి నిరసన సూచకంగా ఈ చర్య తీసుకోవాలని బియ్యంమరల యజమానులు నిర్ణయించుకున్నారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని పలువురుసభ్యులు విమర్శించారు. సహాయ నిరాకరణోద్యమం సాగించాలని కొంతమంది సూచించారు. ఈ విషయంలో చర్యలను తీసుకునే అధికారాన్ని కార్యవర్గానికి సర్వసభ్య సమావేశం దత్తంచేసింది జిల్లాల సన్నిటినీ వర్తించమని కార్యాచరణ సంఘాన్ని ఆదేశించింది.

సర్వసభ్య సమావేశానికి 100 మంది సభ్యులు హాజరయ్యారు.

వాగన్ల మంజూరు పరిస్థితిపై కార్యవర్గం ఉదయం చర్చలు జరిపింది ఈ విషయాన్ని రైల్వే అధికారులకు నివేదించాలని నిర్ణయించింది.

కాంగో నాయకత్రయ సమావేశం

రాజకీయ ప్రతిష్టంభనకు పరిష్కారమార్గం అన్వేషించే సూచన

బ్రేజ్‌విల్లీ, జులై 30

కాంగో నాయకత్రయం అధ్యక్షులు కసవుబు, కటాంగా అధ్యక్షుడు పోంబే, లుముంబా అనుచరనర్గ నాయకుడు గిజెంగాలు సమావేశమై రాజకీయ ప్రతిష్టంభనకు పరిష్కారమార్గం అన్వేషించే సూచనలు కన్పిస్తున్నాయి.

కటాంగా అధ్యక్షులు పోంబే గత రాత్రి యిక్కడకు వచ్చారు. రాజకీయ ప్రతిష్టంభనను తొలగించుటలో తన సహృద్భావమును వ్యక్తపరచుటకే తానిక్కడకు వచ్చినట్లు కటాంగా అధ్యక్షుడు పత్రికా విలేఖరులతో అన్నారు మాజీ బెంచి కాంగో అధ్యక్షుడు ఫుల్‌ఫెర్ యూ లూ భవనం వచ్చినమైదానంలో పోంబే యీ వత్తికా గోష్ఠి జరిపారు

నూతన రాజ్యాంగం విషయమై ఏకీభావం కుదరనిదే జాతీయ ప్రభుత్వమును ఎన్నుకుని ప్రయోజనంవుండబోదని అధ్యక్షుడుకసవుబుకు తాను స్పష్టంగా తెలుపదలిచామన్నారు.

బ్రేజ్‌విల్లీలో గాని లేక లియోపాల్డువిల్లీలోగాని కసవుబును కలుసుకోనున్నట్టు పోంబే తెల్పారు.

ఇదిలా ఉండగా పోంబే రాకతో కటాంగా ప్రతినిధులు గూడా పార్లమెంటులో పాల్గొనేటయితే పార్లమెంటులో మొగ్గు తమవైపే వుంటుందని లియోపాల్డువిల్లీ వర్గీయులు అనిస్తున్నారు.

వాతావరణం

సోమవారం సాయంత్రంలోగా తెలంగాణలో భారీజల్లులు పడతాయి కోస్తా ఆంధ్ర జిల్లాలోను, రాయలసీమలో ఉరుములు మెరుపులతో జడివాన పడుతుంది.

గోవా విషయంలో ప్రభుత్వ విధానం మారాలని సూచన

రాజకోట, జులై 30

వర్తమాన సంవత్సరాంతంలోగా ఇండియాలోని పోర్చుగీస్ వలసల స్వాతంత్ర్య సాధన లక్ష్యానికి అనుగుణ్యంగా, ఇండియాలోనించి "స్వచ్ఛంద విముక్తి దళాలు" పోర్చుగీస్ పాలిత ప్రాంతాలలో ప్రవేశించుటకు భారత ప్రభుత్వం అనుమతించాలని ఇక్కడ జరిగిన అఖిలపక్ష సమావేశం అభ్యర్థించింది.

ఉయ్యూ స్వాతంత్ర్య సంఘం అధ్వర్యాన జరిగిన యీ అఖిలపక్ష సమావేశాన్ని శ్రీమతి అరుణాసాఫాలీ ప్రారంభించారు. మహా గుజరాత్ జనతా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈ సంవత్సరాంతం లోగా ఇండియాలోని పోర్చుగీసు వలసలకు విముక్తి సాధించాలనే ఉద్యమానికి పూర్తి మద్దతు యివ్వాలని యీ సమావేశంలో తీర్మానించారు.

ఈ నిరిత గడువులోగా భారత్ భూభాగంనుంచి పోర్చుగీస్ సామ్రాజ్య వాదములకు స్వస్తివాచకం పాడుటకు ప్రభుత్వము, ప్రజలుకూడా సన్నద్ధంకావాలని కోరారు.

ఆఫ్రికాలో గాని ఆసియాలో గాని అడ్డుచూచుకొనియే పోర్చుగీస్ సామ్రాజ్యవాదం ప్రాకులాడుతున్నదనీ, ముఖ్యంగా అమెరికా, బ్రిటన్‌ల అనరాయ్ పోర్చుగీలకు ఎక్కువగా కనిపిస్తున్నదనీ అంటూ, ఆ రాజ్యాలు తమ వైఖరిని మార్చుకోవాలనీ, లేకుంటే, ఆఫ్రికాలో రాజ్యాల దౌత్య కార్యాలయాల ఎదుట, ముఖ్యంగా బ్రిటన్, అమెరికా రాయబార కార్యాలయాల ఎదుట ప్రజాభిప్రాయాన్ని వ్యక్తీకరిస్తూ ప్రదర్శనలు జరుపవలసి వస్తుందని మహాసభలో ఆమోదించిన తీర్మానం హెచ్చరించుతున్నది.

అంగోలా, మొజాంబిక్‌లలో సామ్రాజ్య వాదమునకు భరతవాక్యం పాడుతున్న యీ తరుణం ఇండియాలోని పోర్చుగీస్ వలసల విముక్తి సాధన ఉద్యమానికి అత్యంత అనుకూలమైన సమయంగా ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

సత్వరమే గోవా విముక్తి సాధించుటకు అనుగుణ్యంగా భారత ప్రభుత్వం తన విధానాన్ని పునర్నిర్ణయించుకోవాలని కోరుతూ రివల్యూషనరీ సోషలిస్టుపార్టి ఢిల్లీలో సమావేశమై ఒక తీర్మానం గావించింది.

బొంబాయిలో 60 దుక్కుల వాన

బొంబాయి, జులై 30

గత 24 గంటలలోను బొంబాయిలో 60 దుక్కుల వర్షం పడింది ఈ కుంభవర్షానికి రెండుప్రాంతాలలో ఇండ్లుకూలాయి. ఈ ప్రమాదంలో ఒక బాలిక మరణించింది మరో బాలుడు తీవ్రంగా గాయపడాడు.

యంత్ర పరికరాలకు మూడవ కర్మాగారం

పంజాబ్‌లో నెలకొల్పనున్నట్లు మంత్రి షా ప్రకటన

చాండీమర్, జులై 30

భారతదేశంలో మూడవ యంత్ర పరికరాల కర్మాగారం, కాల్కాకు 3 మైళ్ళ దూరంలో వున్న పింజోరీ వద్ద నెలకొల్పనున్నట్లు కేంద్ర మంత్రి శ్రీ మనూభాయి షా నేడిక్కడ తెల్పారు.

ఈ కర్మాగారం నెలకొల్పుటకు సాంకేతిక సహాయం, నిర్మాణ వ్యయం జర్మనీనుంచి లభిస్తుంది. ఫ్యాక్టరీ నిర్మాణానికి గాను పంజాబ్ ప్రభుత్వం అరు, ఏడు వందల యకరాల భూమి యిస్తుంది

రాయలసీమ అభివృద్ధి

ఆగస్టు 6 తేది పాంతీయ ప్రతినిధుల సమావేశం

హైదరాబాదు, జులై 30

రాయలసీమలో తరుచు సంభవించే కరువు నివారణసమస్య, అనాల్గు జిల్లాల పారిశ్రామికరణ సమస్యలు చర్చించేందుకు రాయలసీమ జిల్లాలనుంచి ఎన్నికైన శాసనసభ సభ్యులు, శాసనపరిషత్తుసభ్యుల సంయుక్త సమావేశం [illegible] జరుగుతుంది.

ఈ సమావేశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రారంభిస్తారని సమావేశకర్త శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య తెల్పుతున్నారు.

అల్పసంఖ్యాక భాషా వర్గాలకు రక్షణ

రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ సూచన

న్యూఢిల్లీ, జులై 30

అల్పసంఖ్యాక భాషా వర్గాలకు భారత రాజ్యాంగంలోని 29,30 సెక్షనుయిస్తున్న రక్షణను చాలవని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఒకతీర్మానంలో హెచ్చరించింది.

అరు రోజులుగా యిక్కడ జరుగుతున్న యీ పార్టి మహాసభలు వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన 165 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

అమ్మ భాషా వాదులకు నిలయమైన భారత దేశంలో, రష్యా, యుగోస్లేవియాలలో జాతుల సమస్యను పరిష్కరించుకున్నటే ప్రజాస్వామిక స్వయం నిరయ సూత్రాన్ని అనుసరించాలని వారు కోరారు. ఈ దృష్టితోనే పంజాబీలో గాని, అస్సాంలో గాని ఉత్పన్నమైన భాషా సమస్యలను పరిష్కరించాలని కోరారు.

స్వతంత్ర పార్టీ ఎన్నిక ఎత్తుగడ

కేంద్రపార్లమెంటరీ బోర్డులో చర్చలు

మద్రాసు, జులై 30

అఖిల భారత స్వతంత్రపార్టీ పార్లమెంటరీ బోర్డు నేడిక్కడ సమావేశమైంది. పార్టి అధ్యక్షులు ఆచార్య రంగా యీ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశం రెండు రోజులు జరుగుతుంది.

నేటి సమావేశంలో బీహార్ ఉత్తర ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్ గుజరాత్, ఆంధ్ర, మద్రాసు రాష్ట్ర పార్టీలనుంచి, రానున్న సాధారణ ఎన్నికలకు అభ్యర్థుల నియామకం విషయంలో వచ్చిన శిఫారసులను పరిశీలించారు అభ్యర్థుల జాబితాను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలోనే తీర్చినంత వరకు నికర పరచుటకు వీలుగా, వివిధ రాష్ట్రాలకు కేంద్ర ప్రతినిధులను నియమించుటకు పార్లి పాంమెంటరీ బోర్డు నేడు నిర్ణయించింది.

ఎన్నికలకు సంబంధించి పార్టి పాలసీ, ఎత్తుగడలు గురించికూడా యీ రోజు చర్చలు జరిగాయని పార్టి కార్యదర్శి శ్రీ మసానీ వెల్లడించారు ఉదయం సమావేశంలో రాజాజీకూడా పాల్గొన్నారు.

హైదరాబాదు, జులై 30

జూనియర్ సహకార సిబ్బంది శిక్షణ తరగతులను నేటి సాయంత్రం 5 గంటలకు వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. ఆర్ పాయ్ ప్రారంభిస్తారు.

దేవుని 'దయకు' ఇరుపక్షాల ప్రార్థన

రంగూన్, జులై 30

బర్మాలో బౌద్ధమతాన్ని 'ప్రభుత్వ మతంగా' నిర్ణయించేటి పనాన్ని ప్రవేశపెట్టనున్నారు.

ఈ ప్రతిపాదనకు నిరసనగా బర్మాముస్లిములు ఆగస్టు 11 తేదిన ప్రార్థనలు జరపాలని నిర్ణయించారు. ఇదిలా ఉండగా బౌద్ధులు మాత్రం వారమెంటు యీ బిల్లు ప్రవేశపెట్టే రోజున బిల్లుకు అనుకూలంగా ప్రార్థనలు జరుపుటకు నిర్ణయించారు.

వయోవృద్ధులకు ఉపకారభృతి

మద్రాసు ముఖ్యమంత్రి వెల్లడి

మధురై, జులై 30

70 ఏళ్ళు వచ్చిన వృద్ధుల సౌకర్యార్థం "వృద్ధాప్యంలోపింఛను" పథకాన్ని అమలు చేయమని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని మదరాసు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ నేడిక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

"వృద్ధాప్యంలో పింఛను పథకాన్ని" ఏతేదీ నుంచి అమలు చేయాలి అన్న అంశంపై మంత్రివరం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి వెల్లడించగలరని పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్ నేటి ఉదయం అన్నారు.

70 ఏళ్లు వచ్చిన వృద్ధులు రాష్ట్రంలో ఎంత మంది వున్నారో, వారికి నెలకు రు. 18 చొప్పున పింఛను ఇస్తే ఎంతవ్యయం అవుతుందో ఆ వివరాలను సేకరించడం పూర్తయిందని శ్రీ వెంకటరామన్ వెల్లడించారు.

లావోస్ రాజుకు సర్వాధికారాలు

పార్లమెంటులో తీర్మానానికి ఆమోదం

వియంటియన్, జులై 30

పార్లమెంటులోని బలాబలాలతో నిమిత్తంలేకుండా ప్రభుత్వాన్ని నియమించే అధికారాన్ని రాజు సావంగ్‌కు యిస్తూ లావోస్ పార్లమెంటు నేడు తీర్మానించింది.

మూడు గంటల చర్చ అనంతరం 51 మంది సభ్యులు గల యీ పార్లమెంటులో అత్యధిక సంఖ్యాకులు తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశారు.

రాజ్యాంగంలో చేసిన యీ నవరణ రాజీ ప్రధానమంత్రి బాధ్యతలు నిర్వహిందడానికి కూడా అవకాశం కల్గిస్తుంది.

ప్రధాని బౌనోం కాంబోడియా రాజధానికి వెళ్ళి ప్రధానమంత్రి పదవి స్వీకరించవలసిందిగా సౌవన్న ఫౌమాను కోరుటకు అధికారమిచ్చే తీర్మానం గూడా పార్లమెంటు ఆమోదించింది. ఈ తీర్మానము ననుసరించి 37 మంది ప్రతినిధులతో బౌనోమ్ కాంబోడియా రాజధానికి రేపు వెళ్తాడు. బౌనోమ్ తిరిగివచ్చే దాకా నామోన్‌లో జరిగే రాజీచర్చలు నిలిచి వుంటాయి

ఐతే యీ రాజ్యాంగ సవరణను పాథెట్ లావో ఆమోదించదని పాథెట్ లావో రేడియో ప్రకటించింది.

హేమావతికి వరదలు

బెంగుళూరు, జులై 30

పశ్చిమాన్ ప్రాంతంలో బాగా వర్షాలు కురిసినందున హేమావతి నదికి మూడడుగుల నీరు వచ్చింది.

రాష్ట్రంలోని వరదబాధిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయి కార్వార్ జిల్లాలోని వరద బాధితులకు ఉచితసహాయంగా మంజూరు చేసిన రు 40 వేలు గాక మరో రు 5 లక్షలు తక్కావీ ఋణాలుగా మంజూరు చేశారు. కేంద్ర మంత్రి శ్రీ దాతార్ తమ స్వంతజిల్లా బెలాం వరద ప్రాంతాలలో పర్యటిస్తున్నారు. ముఖ్యమంత్రి శ్రీ జెట్టి పివిధ జిల్లాలలోని వరద ప్రాంతాలలో పర్యటిస్తూ, ప్రజల కష్టనష్టాలు విచారిస్తున్నారు.

గత వారం గంగావళి వరదలో కొట్టుకుపోతున్న 10 మందిని తోంగిగ్రామం వద కార్వాక పోలీసులు సంరక్షించారు.

ప్రతి ఇంటిలో పరిశుభ్రమైన గాలి.... దుర్వాసనలను పోగొట్టి ఓడొనిల్ గాలిని ప్రతిచోట తాజాగా నేస్తుంది.....

సామానులు: కథియవార్ స్టోర్స్
మహాత్మాగాంధీరోడ్, సికిందరాబాద్

పంచాంగం

సోమవారం

31 జూలై, 1961

శ్రీ నల సంవత్సర ఆషాఢ బహుళ తదియ తిథి పగలు 11-27 వరకు, పూర్వాభాద్ర పగలు 12-53 వరకు, వర్జ్యం రాత్రి 9.48 మొదలు 11-17 వరకు పంచమీ తిథి.

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు ముగింపులో తేజి పనుపు. మిర్చి, కొబ్బరి నిలకడ చింతపండు బెల్లం తేజి.

రైతులకు:- మరణయోగం అందువల్ల నిత్యకృత్య వ్యవహారాలు మాత్రం చూడుకొనుట మంచిది.

మంచివెద్దలు:- విద్యా వ్యాసంగాలకు, వ్యాపార అభివృద్ధికి మంచిది. తొందరపాటు తగ్గించుకోవాలి మధ్యాహ్నం శుభకార్య నిరయాలకు అధికారము కలుసుకొనుటకు డబ్బు లావాదేవీలకు, చర్చావేజులు వ్రాయుటకు, స్పెక్యులేషన్‌కు మంచిది.

అదృష్ట సంఖ్యలు:- 4.7.8

ఇతర పక్షాల మధ్య ఎన్నికల పొత్తు

కాంగ్రెస్‌ను ఓడించటానికి అవసరమని డాక్టర్ జడ్. ఎ. అహ్మద్

వారణాసి, జులై 30

దేశంలో కులమత శక్తులను ఎదుర్కొనడానికి అన్ని రాజకీయ పక్షాలు కలిసి సంయుక్త సంఘటనను ఏర్పాటుచేయాలని కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి డాక్టర్ జడ్ ఎ. అహ్మద్ విశ్వ ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

జాతీయ సమైక్య సంస్థాన్ని కాంగ్రెస్ ఏర్పాటుచేసినా, ఇందులో కొన్ని లోపాలున్నాయని. ముఖ్యంగా ముస్లింలీగ్‌తో పొత్తు కుదుర్చుకున్నందువల్ల కేరళలో యీ లోపం బాహాటంగా కన్పిస్తున్నదని అన్నారు.

కొన్ని సమస్యల పై విభేదాలున్నా, దేశసమైక్యతను రక్షించేందుకు కులమత శక్తులను ఎదుర్కోడంలో ఏకం కావాలన్నారు.

ఎన్నికల విషయాన్ని ప్రస్తావించి, కాంగ్రెస్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే. ఇతర రాజకీయ పక్షాల మధ్య ఎన్నికల పొత్తు అవసరమన్నారు. ఇలాంటి పొత్తు కుదుర్చుకోడానికి కమ్యూనిస్టు పార్టీ సిద్ధంగా ఉన్నదనీ, రాష్ట్ర స్థాయిలో కాకపోయిన సానికంగా ఇలాంటి పొత్తుకు సిద్ధమేనని డాక్టర్ అహ్మద్ అన్నారు.

కాంగ్రెస్. జనసంఘ అణ్యారు అను ఓడించేందుకు సోషలిస్టులతోను, ప్రజా సోషలిస్టులతోను చేతులు కలుపగలమన్నారు.

చైనా భారత దేశాలు తమ మధ్య ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకోవాలనే తలంపుతో ఉన్నాయే కాని యుద్ధాన్ని వాంఛించడంలేదు యుద్ధం వల్ల ఉభయులకూ నష్టం కలుగుతుందని గ్రహించారు.

జయప్రకాశ్ చెప్పినటు ఈ పరిస్థితానికి మధ్య పరిత్యం అవసరమని శ్రీ అహమద్ అన్నారు.

ఈ రెండు దేశాలూ పొరుగు రాజ్యాన్ని కోరుతున్నందున ఈకల్లోలం ఎంతో కాలం ఉండదన్నారు.

చైనాకు సమితి సభ్యత్వం

జపాను సోషలిస్టు పక్షం నియమించిన ఉప సంఘం సూచన

టోక్యో, జులై 30

చైనాకు సమితి సభ్యత్వం ఇవ్వాలనీ, జపాను చైనాతో వ్యాపార ఒడంబడిక చేసుకోవాలనీ, జపాను సోషలిస్టు (ప్రతిపక్షం) నియమించిన ప్రత్యేక సంఘం సిఫారసు చేసింది.

ఈ సిఫారసులను వచ్చే నెల ఆరంభంలో చర్చిస్తామని పార్టి వివరణకర్త ఒకరన్నారు.

సైన్యంలో క్రమశిక్షణ

పెంపొందించాలని రష్యా రక్షణమంత్రి ఉత్తర్వులు

మాస్కో, జులై 30

సైన్యంలో క్రమశిక్షణను పెంపొందించాలనీ, అధికారితో వ్యవహరించాలనీ సోవియట్ రక్షణ మంత్రి మార్షల్ మాలినోవస్కీ గత రాత్రి ఆదేశాలు జారీచేశారు నాలిగవ దినోత్సవం సందర్భంగా. ఆయనను ఉత్తరువులు జారీచేశారని మాస్కో రేడియోలో ప్రకటించింది

రాజ్‌భవన్ వార్తలు

హైదరాబాద్, జులై 29

కానన పరిషత్తు సభ్యుడు శ్రీ షేక్ గాలిబ్ (సంబారు) నేటి ఉదయం గవర్నర్ శ్రీ చీమ్‌పేన్ సత్కారం స్వీకరించారు.

బలిష్ఠమైన ప్రతిపక్షం: తెలంగాణప్రజావాంఛ

—:(o):—

ఆచార్యరంగా వెల్లడి

హైదరాబాద్, జులై 30

"కాంగ్రెస్ తో సమంగా నిలబడగల బలిష్ఠమైన ప్రజాస్వామిక ప్రతిపక్షం యొక్క అవశ్యకతను ఈనాడు తెలంగాణాలోని రాజకీయ వాదులనేకులు వాంఛిస్తున్నట్లు ఇటీవలి పర్యటనలో స్పష్టమైంది అని" అఖిల భారత స్వతంత్ర పార్టీ అధ్యక్షులు ఆచారంగా, అన్నారు.

ఆచార్య రంగా ఇటీవల తెలంగాణా ప్రాంత మంతా పర్యటించి మదరాసు వెడుతూ పై విధంగా తెలిపారు.

"ఈ ప్రాంతాలలోని సానిక ప్రముఖులనేకులు కాంగ్రెస్‌కు ప్రతిపక్షంగా స్వతంత్ర పార్టీ నిలవాలని వాంఛిస్తున్నారు కొందరు కాంగ్రెస్ వాదులు సైతం ఈ అభిప్రాయంతోనే ఉన్నట్టుకనిపిస్తున్నది" అన్నారు

ఈ ప్రాంతంలో సమ పాలిత గతులను గూర్చి ప్రస్తావిస్తూ ఆచార్యరంగా ఇంకా ఇలా అన్నారు

ఈ ప్రాంతంలో స్వతంత్ర పార్టీ కార్యకర్తలు విరివిగా పనిచేస్తున్నారు ఇప్పటికి ఇక్కడ మూడు జిల్లాలలోనే ఉంది రాను. ఎన్నికలలో విజయావకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి ప్రభుత్వ పక్షాన్ని గద్దెదింపడానికి ప్రజలందరూ సముత్సాహంగా ఉన్నారు అనేకవాదులు ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు విరుద్ధంగా నడిచే కాంగ్రెస్‌ను ఓడించడంలో మీరు కృత కృత్యులవుతారని నమ్ముతున్నాను".

రంగా దంపతులకు నాంపల్లి స్టేషన్‌లో స్వతంత్ర పార్టీ కార్యకర్తలు వీడ్కోలిచ్చారు.

కృష్ణా జిల్లా వరద నివారణ సంఘం

మచిలీపట్నం, జులై 30

బందరు కలెక్టరు అధినులో జిల్లా స్థాయిలో వరద నివారణ సంఘాన్ని రూపొందించారు. ఈ సంఘమునకు జిల్లా కలెక్టరు అధ్యక్షులుగా వల్లపల్లి రాజా ఉపాధ్యక్షులుగా సిటీ బ్యాంకు ఏజంటు కోశాధికారిగా కానన మండలి ఉపాధ్యక్షుడు జి. యస్. రాజు, కానన సభ్యులు మరుపిళ్లచిటి, కానని వెంకటరత్నం, వెలంకి విశ్వేశ్వరరావు, పార్లమెంటు సభ్యులు, కొమర్రాజు అచ్యుతాంబ మండలి వెంకటకృష్ణారావు. అడుసుమిలి సూర్యనారాయణమూర్తి, ఈడుగంటి బాలవీరరాఘవయ్య విజయవాడ బందరు, నూజివీడు బి. డి. ఓ. లు కార్య నిర్వాహకులుగా వ్యవహరిస్తారు. దివి సీమ ప్రాంత వరద బాధితుల సహాయార్థం శ్రీ మండలి వెంకటకృష్ణారావు విరివిగా విరాళాలు సేకరిస్తున్నారు

(స్వ. వి)

1960-61లో చెరకు పంట

న్యూఢిల్లీ, జులై 29

1960-61 సంవత్సరంలో 5,784 000 ఎకరాలలో చెరకు పంట వేసినట్లు అధికారిక తుది అంచనా తెలుపుతున్నది.

పరావరిన ఎకరాలకు 33 223 పౌన్ల చెరకుగడ ఉత్పత్తి అయినట్లు అంచనావేశారు.

ఐరిష్ స్వాతంత్ర్య వార్షికోత్సవం

న్యూఢిల్లీ, జులై 30

ఆగస్టు 7-17 తేదిలలో ఐరిష్ కోసుకి గాలనీలలో జరుగనున్న స్వాతంత్ర్య ప్రథమ వార్షికోత్సవాలలో పాల్గొనవలసిందిగా భారతదేశానికి ప్రత్యేకాహ్వానం అందింది ఉత్సవాలలో కోసు

కేంద్రఉపమంత్రిఅహమద్‌అలీ ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, జులై 29

గత నెలలో జకార్తాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సంస్థ సమావేశంలో పాల్గొన్న భారతీయ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన కేంద్ర కార్మిక శాఖలో ఉపమంత్రి శ్రీ అహమద్ అలీ ఐరోపా పశ్చిమ ఆసియా దేశాలను సందర్శించి నేడు ఢిల్లీకి తిరిగి వచ్చారు

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి వివక్షత విధానాన్ని గర్హిస్తూ ఒక తీర్మానాన్ని అంతర్జాతీయ కార్మిక సంస్థ ఆమోదించింది అందువలన ఈ సంస్థ నుండి ప్రత్యేకగవలసిన స్థితిని దక్షిణాఫ్రికా కల్గింది.

నగరంలో స్త్రీల పాలిటెక్నిక్

ఆగస్టు 4 న ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్ జులై 28

స్త్రీల పాలిటెక్నిక్‌కు ఆగస్టు 4 న ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రారంభోత్సవం చేస్తారు. ప్రారంభోత్సవ సందర్భంగా జరిగే సభకు శ్రీ అలూరి సత్యనారాయణ రాజు అధ్యక్షత వహిస్తారు

హైదరాబాద్ ఎడ్యుకేషన్ సంఘం వారు ఈ పాలిటెక్నిక్‌ను నిర్వహించారు

మెమారీ టోలుగేటువద్ద లారీడ్రైవర్లతో ఘర్షణ

18 మంది పోలీసుల గాయపడిన వైనం

బర్వాన్, జులై 31

ఇక్కడికి 16 మైళ్ళ దూరాన గ్రాండ్‌ట్రంక్ రోడుమీద మెమారి టోలుగేటువద్ద పోలీసులకూ, లారీడ్రైవర్లకూ జరిగిన ఘర్షణలో ఒకడ్రైవరూ, 18 మంది పోలీసులు గాయపడ్డారు

టోలుగేటువద్ద లారీడ్రైవర్లు తమ బండను రోడ్డుకు అడంగా నిలపి సరుకులనుతీసుకుపోవాలనే యంత్రంపెకి తీసుకురావటానికి నిరాకరించటంతో పోలీసులతో వీరికి ఘర్షణ జరిగి ఈ దుష్పరిణామానికు కారణమైనట్లు తెలియవచ్చింది

పోలీసులుఆత్మరక్షణకు రివాల్వరు ప్రేల్చగా ఒకడ్రైవరు గాయపడడాడట ఇప్పటికి 32 మందిని పోలీసులు అరెస్టుచేశారని వార్త. గాయపడిన వారిని వైద్యాలయంలో చేర్చారు.

జర్మనీ, బెర్లిన్ సమస్యలు

—:(o):—

యుద్ధం అసంభవమని తూర్పు జర్మనీ ప్రభుత్వ ప్రకటన

బెర్లిన్, జులై 30

జర్మనీ, బెర్లిన్ సమస్యలపై ఏ పరిస్థితులలోను యుద్ధం సంభవం కాదని దృఢ విశ్వాసాన్ని తూర్పు జర్మనీ ప్రభుత్వం నిన్న ఒక ప్రకటనలో వ్యక్తం చేసింది.

అధికారపత్రాను కమ్యూనిస్టు కూటమివైపు మొగ్గుతున్నట్లు ఈ ప్రకటనలో పేర్కొన్నారు. గత గురువారం జరిగిన ప్రభుత్వ సమావేశంపై ఈ ప్రకటన వేశారు.

పశ్చిమ జర్మనీలోని దురాక్రమణ శక్తులను బుజ్జగించి మిత్రుత్వ చేసుకోవడం అంత తేలికైన విని కాదనీ. దానికి విశేష శ్రమ, త్యాగం అవసరమనీ అన్నారు

సెప్టెంబరు 17న జరిగే సానిక ఎన్నికలకు ప్రభుత్వాధికారులంతా కృషి చేయాలని. ప్రభుత్వ వ్యతిరేక శక్తుల దుష్ప్రచారాలను ఎదుర్కోవాలనీ అన్నారు. తూర్పు జర్మనీలో మామ పరిస్థితులున్నాయనే బాన్ రేడియో ప్రచారాన్ని నిరాకరించారు

పశ్చిమ జర్మనీలోను, పశ్చిమ బెర్లిన్‌లోను బానిస వ్యాపారులపట్ల హెచ్చరికతో మెలగాలని తూర్పు జర్మన్ ప్రజలను హెచ్చరించారు.

పశ్చిమ జర్మనీలో తూర్పు జర్మనను బుజగిస్తున్నారనీ, అనేకమంది యువతులను వ్యభిచార గృహాలలో నిర్బంధిస్తున్నారనీ కూడా ఆరోపించారు.

డా॥ కృష్ణారావుకు సన్మానం

మచిలీపట్నం, జులై 17

భారత ప్రభుత్వ విదేశ వ్యవహారాల శాఖ. న్యాయ సలహా దారుడు తైరెకరు అయిన డా॥ కె. కృష్ణారావుకు నానిక సివిలుయింజనీరింగు కళాశాల ప్రిన్సిపాలు, సిబ్బంది, విద్యార్థులు సన్మాన సభ ఏర్పాటు చేశారు సభకు హ్యూపెరు చౌబాత్ అధ్యక్షత వహించారు. డా॥ కృష్ణారావు విద్యార్థుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు శ్రీ అవధానారాయణ మూర్తి వందన సమర్పణ చేశారు.

డా॥ కృష్ణారావు నానిక న్యాయవాది సంఘ సభలో ప్రసంగించారు శ్రీ వి. ఉదయభాస్కరరాజు డా॥ కృష్ణారావుకు సభ్యులను పరిచయం చేశారు. (మ వి)

ముస్లిం వాక్స్‌బోర్డు

హైదరాబాదు జులై 30

ముకరంజా సానీ డాక్టర్ సయ్యద్ అబుల్ లతీఫ్‌ను ముస్లిం వాక్స్‌బోర్డు సభ్యునిగా నియమించారు ఈయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా పనిచేశారు, భారత-మధ్యప్రాచ్య సాంస్కృతిక సంబంధాల సంఘ అధ్యక్షుడు.

ఆస్ట్రేలియా-ఇంగ్లండ్‌ల క్రికెట్ టెస్ట్

3 వ రోజు ఆట ముగిసేసరికి ఆస్ట్రేలియాకు 63 పరుగులు

మాంచెస్టర్, జులై 30

ఇంగండ్‌లో జరుగుతున్న 4 వ టెస్టు పోటీలో, నేటికి 3 వ రోజు ఆట ముగిసేసరికి ఆస్ట్రేలియా 2వ ఇన్నింగ్సులో 63 పరుగులు సాధించింది.

ఇంగండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 367 పరుగులు సాధించగా, ఆస్ట్రేలియా 190 మాత్రమే సాధించింది.

కాసాబ్లాంకా రాజ్యాలకు సమిష్టిసేన

కైరో, జులై 29

కాసాబాంకా రాజ్యాల సేనాధిపతుల సంయుక్త మండలి తొలి సమావేశం నేడిక్కడ జరిగింది ఈ సమావేశంలో ఆఫ్రికా రాజ్యాలన్నింటికి ఒక సైన్యం, సేనా నాయకత్వం ఏర్పరచే విషయమై ఆదరణయోగ్యమైన నిర్ణయాలు జరిగాయి.

ఈ సమిష సేనకు అధిపతియెవరు? దాని కార్యస్థానం ఎక్కడ అనే విషయాలు యీ వేళ వెలువడిన సంయుక్త ప్రకటనలో వ్యక్తపరిచలేదు.

ఈ సమావేశంలో ఘనా, గినియా, మొరాకో, అరబ్ రిపబ్లిక్ అల్జీరియా జాతీయ ప్రభుత్వ ప్రతినిధుల పాల్గొన్నారు.

అమెరికా దురాక్రమణ వైఖరి

భద్రతా సమితిలో క్యూబా ఆరోపణలు

ఐక్యరాజ్య సమితి జులై 30

మియామి నుంచి గ్వాటెమాలకు వెళుతున్న అమెరికా విమానానికి క్యూబా తుపాకులు చూపించిందన్న వేసిన నింద నటనను నిన్న క్యూబా భద్రతా సంఘంలో చర్చకు తెచ్చింది

ఈ వ్యవహారంలో అమెరికా ప్రపంచ శాంతికి ప్రమాదం కలిగించేదిగా ఉన్నదని ఆరోపించింది

ఈ సంఘటనను ఒక నెపంగా పెటుకొని సైనిక దురాక్రమణకు అమెరికా అయత్నమవుతున్నదని క్యూబా అన్నది.

ఈ ప్రణాళికాంతానికి మరో మూడు పరిశోధనాలయాలు

—:(o):—

కేంద్ర వైజ్ఞానిక మంత్రి కబీర్ వెల్లడి

కోయంబత్తూరు, జులై 31

తృతీయప్రణాళికాకాలంలో మరో మూడు జాతీయ పరిశోధనాలయాలను నెలకొల్పనున్నామని కేంద్ర వైజ్ఞానిక మంత్రి శ్రీ కబీర్ ఇక్కడ విలేకరులతో అన్నారు.

పెట్రోలియం పరిశోధన సంస్థను త్వరలోనే డెహ్రాడూన్‌లో స్థాపించనున్నట్టు శ్రీ కబీర్ వెలడించారు,

ఈ ప్రణాళికాంతానికి మదరాసు. బొంబాయి ఖరగ్‌పూర్, కాన్పూరులలో నెలకొల్పనున్న భారీ సాంకేతిక సంస్థల నిర్మాణం పూర్తికాగలదని. ఈ ప్రణాళికముగిసేలోగా ప్రాంతానికొక ఇంజనీరింగు కళాశాల, జిల్లాకొక పాలిటెక్నిక్ సంస్థ స్థాపించాలని ఆశిస్తున్నామనీ. ప్రాంతీయంగా సాంకేతిక విద్యాశిక్షణ సంస్థలుకూడా ఏర్పరచాలనుకుంటున్నామనీ తెలిపారు.

సాంస్కృతిక కార్యక్రమాభివృద్ధి ప్రసారిస్తూ: రాష్ట్రానికొక జాతీయ నాటకమండి రాన్నీ, ఏరివిగా గ్రామీణ నాటకశాలలనూ నిర్మించనుంటల్పించింది. ద్వితీయప్రణాళికలో రాష్ట్రాలలో 10 చొప్పున గ్రామీణ నాటకశాలలకు కేటాయించామనీ. ఈ ప్రణాళికలో 50 పరకు నిర్మించనున్నాయనీ వీటికి ఒక్కొక్క దానికి కేంద్రం 15 వందల రూపాయలు మంజూరు చేసుందనీ చెప్పారు

ఈ సందర్భంలో మాటాడుతూ హైదరాబాద్‌లోని సాలార్ జంగ్ మ్యూజియంను కొత్తభవనంలోకి త్వరలో మార్చనున్నామని కబీర్ వెలడించారు.

ఉచితంగా ఆహారం

(పేజీ తరువాయి)

కార్యక్రమ ప్రణాళికలో వివరించారు. "ప్రవాద" పత్రికలోని 10 పేజీలలోను 9 పేజీలలో పార్టీ కార్యక్రమాన్నే పొందుపరచారు.

పెటుబడిదారీ విధానంనుంచీ సోషలిజానికి మారేదశను మూడిస్తూ. 1919లో లెనిన్ ప్రథమంగా ఒక కార్యక్రమాన్ని ఇచ్చారు. దాని తరువాత యీ కార్యక్రమం మూడవది.

ఈ కార్యక్రమాన్ని రెండు భాగాలుగా ప్రచురించారు.

మొదటిపేజీలో "సోవియట్ యూనియన్ యొక్క సోవియట్ వారి ముసాయిదా కార్యక్రమం" అనే శీర్షికన్రింద దీనిని ప్రారంభించారు.

మొదటిభాగంలో "పెటుబడిదారీ విధానంనుంచీ కమ్యూనిజానికి మారే దశ—నూతనాభివృద్ధికి మార్గం" అనే శీర్షికను ప్రారంభించారు.

ఆకోబరులో జరిగే 22వ పార్టీ కాంగ్రెస్ సమావేశంలో క్రుష్చేవ్ ఈ కార్యక్రమాన్ని సమర్పిస్తారు

దేశమంతటా యీ కార్యక్రమాన్ని చర్చించేందుకు వీలుగా దానిని ఇప్పుడు ప్రచురించారు.

రష్యాలో సోషలిజం సంపూర్ణ విజయం సాధించింది. యూరప్ ఆసియాలలో సోషలిస్టు వివవం ప్రపంచ సోషలిస్టువిధానానికి దారి తీసింది.

సోషలిస్టు ప్రపంచం విస్తరిస్తున్నది. పెటుబడిదారీ ప్రపంచం క్షీణిస్తున్నది

పెటుబడిదారీ విధానంనుంచీ విధిగా సోషలిజం అధికారాన్ని హస్తగతంచేసుకొంటుంది. సాంఘికవ్యవస్థ అభివృద్ధిలో ఇది తప్పనిసరిగా జరిగి తీరుతుంది.

ఒకదాని కొకటి విరుద్ధంగా ఉన్నరెండు విధానాలకు మధ్య నేటి యుగంలో పోటీలు జరుగుతున్నది అని ఈ కార్యక్రమంలో పేర్కొన్నారు.

సోషలిజం శాంతియుతమైన అభివృద్ధి. పార్లమెంటు దురాక్రమణ మార్గంలో శాంతియుత సహజీవనం అనేది ఒక అటంకం అన్నారు.

కమ్యూనిస్టు సాంఘికవ్యవస్థ నిర్మాణానికి కార్యక్రమం అని ఈ నూతన కార్యక్రమాన్ని నిర్వచించారు.

పన్నులు

ఈ 20 ఏండ్ల ప్రణాళికలోను పన్నులను పూర్తిగా రద్దుచేయనీ, ధరలను తగ్గిస్తామనీ అన్నారు విద్య వైద్య కార్యక్రమం. పెన్షను. శిక్షణంగా మరిలైనవన్నీ ఉచితంగానే లభిస్తాయి

1970 - 1980 మధ్య అనేక సంవత్సరాలలోకార్యంకూడా ఉచితంగానే లభిస్తాయి

ఈ సంవత్సరాలో పాఠశాలకువెళ్ళేపిల్లలకు ఉచితంగా దుస్తులు ఇతర పాఠశాల అవసరాలు లభిస్తాయి ఈ పిల్లలందరికీ ఉచితపోషణ ఉచిత వసతిపాఠశాలలు ఉచిత మధ్యాహ్న భోజనం లభిస్తాయి.

విదేశాంగ విధానం

విదేశాంగ విధానాన్ని ప్రస్తావించి అంతర్జాతీయ అభ్యుదయ విరోధక శక్తుల కన్నిటికి వ్యతిరేకప్రధానకేంద్రమన్నారు.

ప్రపంచ ఉపాధ్యాయ సంస్థల సమాఖ్య

—:(o):—

ఆగస్టు 1 న ఢిల్లీలో సభలు

న్యూఢిల్లీ, జులై 30

ప్రపంచ ఉపాధ్యాయ సంస్థల సమాఖ్య మహాసభలను ఆగస్టు 1 న ప్రధాని నెహ్రూ ఇక్కడ ప్రారంభిస్తారు ఈ మహాసభలలో పాల్గొనడానికి 75 దేశాల ప్రతినిధులు వస్తున్నారు

వ్యక్తి బాధ్యతలపై విద్యాసానం అనే అంశంమీద చేసు ప్రధానంగా చర్చిస్తారని తలుస్తున్నది ఈ సభలు ఏడురోజులు జరుగుతాయి

గ్రామాల అభివృద్ధికి శ్రమశక్తులా కృషి

పంచాయతి సమితుల సభ్యులకు గోపాలరెడ్డి విజ్ఞప్తి

నెల్లూరు, జులై 29

తమ గ్రామాల అభివృద్ధికోసం పంచాయతీ సమితుల సభ్యులందరు శ్రమశక్తులా కృషిచేయాలని కేంద్ర గృహనిర్మాణ శాఖమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి వేకిర్లలో జులై 24న అన్నారు.

అనాదిగా అలక్ష్యం చేయబడుతూ వస్తున్న గ్రామాల అభివృద్ధి, దేశాభివృద్ధి పరస్పరాశ్రయములైనవి అని ఆయన అన్నారు.

గడ్డకట్టే చలిలో 5 గురు జర్మన్‌ల మృతి

విలాస యాత్రలో విషాద సంఘటన

ఆసియా, జులై 30

కాశ్మీర్ పరు ప్రాంతంలో 11 వేల పదివేల అడుగుల ఎత్తున ఉన్న కొండమీద అయిదుగురు జర్మన్ విలాస యాత్రికులు చలిగాలికి గడ్డకటుకు పోయి మృతి చెందినట్టు రాయిటర్ తెలుపుతున్నది.

మత్తు మందిచ్చి రు. 30 వేల చోరీ

రైలు బండిలో జరిగిన వైనం

వారణాసి, జులై 30

కాశీ నగలవ్యాపారి శ్రీ ప్యారీలాల్ పరాస్ సుమారు 25 వేలవిలువ చేసే నగలతో కొంత పైకంతో ముగల పరాయినుండి రైలులో వెడుతుండగా దారిలో ఇద్దరు వ్యక్తులు ఆ పెట్టెలోని కెక్కి వ్యాపారికి టి సిగరేటులిచ్చి వాని సొమ్ముదొంగిలించినట్టు తెలుస్తున్నది దర్యాప్తుమీద ఈ పాసియంలోనూ, సిగరేటులోనూ మత్తుమందు కలిపినట్టు పోలీసులు కనుగొన్నారు కేసు దర్యాప్తు సాగుతున్నది.

శ్రీడిగాలీ వ్యతిరేక వర్గంపై బాంబులు

పాటిస్‌నగరంలో ప్రపథమంగా 7 చోట్ల పేలుళ్ళు

పారిస్, జులై 30

గత రాత్రి నగరం 7 పాసిక్ బాంబులు ప్రేలాయి వీటిలోవాటిలగు ప్రెంచి ప్రధాని అలీరియా విధానానికి శ్రీ డిగాలీ వ్యతిరేకత ప్రకటిస్తున్న వలస వాదులపై ప్రయోగించటం జరిగిందని తెలియవచ్చింది. ఈ రంగా జరగటం యిదే ప్రథమం.

ఇదివరలో డిగాలీ పరం వారివినాశనం కోసం అల్జీరియా తిరుగుబాటుదారు అక్కడక్కడ బాంబులు ప్రేల్చటం జరిగింది.

కూచిపూడి, భరతనాట్యాల తారతమ్యం

—:(o):—

శ్రీ పుత్పల సత్యనారాయణ వివరణ

హైదరాబాద్, జులై 30

ఉదయంలో సాయంసంధ్యారాగాలో దేనికి దానికి ప్రత్యేకసౌందర్యం వున్నటే; కూచిపూడి, భరత నాట్యాలకు సాదృశ్యం, వైదిధ్యం వున్నాయనీ, దాదాపు రెండు సాంప్రదాయాలకూ ఒకే శాస్త్రం ఆధారమవటం వల్ల తరతమ భేదాలెంచటం సాధ్యం కాదనీ, శాసన సభ్యులు శ్రీ పుత్పల సత్యనారాయణ ఉద్ఘాటించారు

నేటి ఉదయం విశ్వకళపరిలోని "నాట్యనిలయం" దర్శించిన సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ పుత్పల పై విధంగా అభిభాషించారు. శాసన సభ్యులు, "మదురకవి" శ్రీ పాలా వెంకట సుబ్బయ్యగూడా నేడు నాట్య నిలయాన్ని దర్శించిన ప్రముఖుల్లో గలరు.

కూచిపూడి నాట్యానికి, భరత నాట్యానికి శాస్త్రమూలంలో భిన్నత్వం వున్నటయితే కూచిపూడి సాంప్రదాయానికి ప్రత్యేక ప్రతిపత్తి కలిగి హేదా ఏర్పడుతుందనీ. అందుకు జిజ్ఞాసువులూ పరిశోధకులూ కృషి సాగించాల్సిన అవసరత ఎంతైనా వున్నదనీ శ్రీ పుత్పల ఉద్బోధించారు.

వారిలా యిలా అన్నారు:

"ప్రతి సాంప్రదాయం ప్రాథమిక దశలో మామూలుగానే వుండి యెవరో ఒక మహనీయుని కృషి కారణంగా దాని రీతులకూ బాణీలకు వ్యాకరణం పాఠ్య ప్రణాళిక పద్ధతులు కల్పించబడి శాస్త్రమవుతుంది. గౌరవనీయ పొందుతుంది. తర్వాతి కాలంలో దేశీయులకూ ప్రవాసులకూ ఒక సులభ మార్గాన్ని చూపుతుంది"

నాగరికత యెప్పుడూ ప్రశాంతగల జీవుల కృతిమనిదగానే వుంటుందనీ ప్రస్థావనంలో మన దేశానికి వచ్చిన అనేకులు సంచారం చేసే తండాల ప్రవృత్తిగల వారనీ ముఖ్యంగా ద్రావిడ జాతివారి భోగాలకు సత్యం, వారుల శ్రమజీవులలోంచి భారత నాగరికత ఉద్భవించిందనీ శ్రీ పుత్పల వివరించారు

భారత నాట్య సాంప్రదాయంలో ద్రావిడ సంస్కృతి చిహ్నాలు 75 శాతం కాగా, ఆర్యుల భాగం 25 శాతం మాత్రమే అనిగూడా వివరించారు

"నాట్య నిలయం" ఆచార్యులు శ్రీ భాగవతుల రామకోటయ్య తమ కూచిపూడి సాంప్రదాయ రీతిని వివరిస్తూ తమకూ, దాక్షిణాత్య భారత నాట్య సాంప్రదాయానికి శాస్త్ర మూలంలో చెప్పకో దగినంత భేదం లేకపోయినా, ప్రదర్శనా విధానంలో విస్పష్టమైన విభేదం కనబడుతూనే వుంటుందన్నారు. భరత నాట్యం ఏక పాత్రాభినయం మాత్రమేననీ, తమ సాంప్రదాయం బహుపాత్రల సమిష్టి రూపకల్పన మనీ వీరు వెలడించారు పోవభావ ప్రాధాన్యత గల వృత్తానికి అంతగా ప్రాధాన్యమివ్వటం అనుకున్నంతగా తమ ఆచారం కాదనీ, భరత నాట్యకారులు స్వాత్వికాభినయంకన్నా వృత్తానికి ఉన్నత స్థానమిస్తారనీ వివరించారు.

శ్రీ పుత్పల మధ్యలో కల్పించుకుంటూ భరత శాస్త్రకారులు గూడా స్వాత్వికాభినయానికి ప్రాధాన్యత నిస్తున్నటు శ్రీ మీనాక్షి సుందరం పిళ్ళై శిష్యురాలు కుమారి రసిదా ఒక సందర్భంలో వివరణాత్మక ప్రసంగ చేస్తూ తెల్పినటు తమకు జ్ఞాపకం వున్నదని అన్నారు.

కుమారి బేబీ కరణ్ "ఓం నమః శివాయ" అనే శివస్తవం నాట్యాచార్యుల అనుజ్ఞతో ప్రదర్శించింది.

బేబీ ఉషా సుందరి "కృత జనుకరి" అనే కీర్తనకు, తుంగభద్రి వారికృతి "కృష్ణ వర్ణలు" లోని ఒక శ్లోకానికి అనుగుణంగా నాట్య మాడింది. బేబీ ఉష "తిల్లాన ప్రదర్శన కనుల విందుగా వున్నది, బేబీ వెంకటలక్ష్మి "నేలని వాడు పద్మనయనంబులవాడు" అనే పద్యానికి అంగిక, వాచిక అభినయం ప్రదర్శించింది

నాట్యాచార్యులు శ్రీ రామకోటయ్య గారి వ్యక్తిత్వాన్ని, వారి కిమ్మురాయి పరిశుద్ధుల కళాలాన్ని సభాసభ్యుల తదితరులు ప్రశంసించారు.

బెంగుళూరులో కూచిపూడి నాట్యం

ప్రముఖుల ప్రశంసలు

బెంగుళూరు, జులై 30

ఇక్కడి పురమందిరంలో మైసూరు సమస్థాన మంత్రి శ్రీ నంజప్ప అధ్వర్యంలో కూచిపూడి నాట్య ప్రదర్శనం జరిగింది ప్రదర్శనానికి ముందు మంత్రి మాటాడుతూ కూచిపూడి నృత్య కళలూ, నర్తకులూ ప్రశంసించారు

శ్రీ కోరాడ నరసింహారావు బృందానికి రామానీ తమ బృందంతో నాట్య ప్రదర్శనం విజయవంతంగా నిర్వహించారు రసభరితమైన ఈ ప్రదర్శనాన్ని అనేకులు తిలకించి అనందించారు. కార్యదర్శి కృష్ణారావు అభినందన సమర్పించారు.

ఆకాశవాణి

మంగళవారం

ఆగస్టు

1-8-1961

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ప్రసారము 1

ఉ॥ 6.30 సుప్రభాత 6.35 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 6.55 కార్యక్రమ వివరణ 7.00 తెలుగులో వార్తలు 7.15 విజయవాడ నిలి 7.45 సంగీతకీర్తన 8.00 అంగమున వార్తలు 8.10 హిందీలో వార్తలు 8.30 దేవేంద్ర మురేశ్వర్: వేణువు 8.45 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 11.40 ఉన్నత పాఠశాలలకు 12.10 ఉన్నతపాఠశాలలకు (ఉర్దూ) 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 సుగమ సంగీత 1-15 వియాన్ అహ్మద్: ఖయాల్ 1.30 వాద్యగోష్ఠి 1.50 తెలుగులో వార్తలు 2.00 హైదరాబాద్ లిలిలి 2.10 ఉర్దూలో వార్తలు 2 20 హైదరాబాద్ లిలిలి 2.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ 6.00 సాయిక ప్రకటనలు 6 05 ప్రాంతీయ వార్తలు 6-15 తిలక్‌గారి గీతారహస్యము (విజయవాడ నుండి రిలే) 6.30 'నగరలాస్' 7.00 తెలుగులో వార్తలు, 7-15 సురాటి శోభనుకు 7.40 విరామ సంగీతం 7.45 రేడియో వార్తాలాపిని, 7.55 విరామ సంగీతం 8.00 ప్రసంగము (ఉర్దూ) 8.10 విరామ సంగీతం 8.15 శోకతత్వరాలకు జవాబులు 8-25 విరామ సంగీతం 8 30 దేవేంద్ర మురేశ్వర్: వేణువు 8 45 వియాన్ అహ్మద్ ఖయాల్ 9 00 అంగమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9 30 దేవేంద్ర మురేశ్వర్ వేణువు 10.00 10.10 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

ప్రసారము 1

49 02 మీ (6120 కిలోసై

ఉ॥ 6.30 హైదరాబాద్ ఎ వలె 8.45 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

49 02 మీ

పది లక్షల మందికి పనిచూపిస్తున్న భారత తేయాకు పరిశ్రమ

స్వతంత్ర దేశాలన్నింటిలో పండే తేయాకులో నాలుగింట మూడు వంతులు కామన్వెల్త్ దేశాలలో పండుతున్నది. అందులో దాదాపు సగం భారత దేశంలోనే పండుతున్నది. భారత దేశంలో తేయాకు పరిశ్రమలో దాదాపు పది లక్షల మంది పనిచేస్తున్నారు. భారత దేశం సంపాదించే విదేశీ ద్రవ్యంలో అయిదవ వంతు తేయాకువల్ల లభించుచున్నది.

మిగతా దేశాలన్నింటిలో కంటే బ్రిటన్‌లో ప్రజలు ఎక్కువ టీపానీయం తాగుతారంటే బ్రిటిష్ వారికి ఆశ్చర్యంగా ఉంటుంది సాలుకు సగటున ఒక్కొక్కరు పదిపౌండ తేయాకు వాడుతున్నారు. జనాభా అంతా ఆహార పదార్థాలకు చేసే ఖర్చులో ఇది నూటికి ఆయిదు వంతులు.

దుబిగా టీ ఎటా తయారు చెయ్యాలి? ఎవరు అభిరుచి వారిదీ మొదట పాత్రను కుంపటి మీదికి ఎక్కించి కొంచెంసేపు వేడిచేసి ఆ తరువాత నిళ్ళుపోసి తేయాకును ఉడకపెడితే టీ చాలా రుచిగా ఉంటుందని కొందరు అంటారు మరికొందరు మట్టి పాత్రలో తయారు చేస్తే టీ చాలా రుచిగా ఉంటుందంటారు. కొంత మందికి చిక్కటి టీ కావాలి. పల్చటి తేయాకు కషాయమును పమపాలుతో పాలు కలిపిన టీ అంటే కొంతమందికి చాలా ఇష్టము. చైనా తేయాకును అభిమానించేవారు కొందరున్నారు.

అయితే తేయాకు మంచి పానీయం మాత్రమేనా? కాదు-తేయాకుకు సంబంధించిన రాజకీయ వాణిజ్య చరిత్ర చాలా ఉన్నది. "బోస్టన్ టీ పార్టీ" సంగతి గుర్తుచేసుకోండి. దాని తరువాత చాలా సంఘటనలు జరిగి అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఏర్పడడం జరిగినది. అమెరికావారందరూ కాఫీ సేవించే జాతిగా తయారయేటు తోడ్పడినది బోస్టన్ టీ పార్టీ.

19 వ శతాబ్దంలో బ్రిటిష్ నౌకా నిర్మాణ పరిశ్రమ అభివృద్ధి చెందడానికి తోడ్పడినది తేయాకు వాణిజ్యం. ఆ రోజులలో చైనా నుంచి తేయాకును బ్రిటన్‌కు అమెరికా నౌకలు చేరవేసేవి. బ్రిటిష్ నౌకలకంటే త్వరగా చేరవేసేవి. తత్ఫలితంగా బ్రిటిష్ వ్యాపారస్తులు నష్టపడడం జరిగేది. అందుకని బ్రిటిష్ నౌకా నిర్మాణ వ్యాపారస్తులు త్వరగా [illegible] నౌకలను నిర్మించి, ఆ మార్గములో నడిపించడం జరిగినది. అమెరికా వ్యాపారస్తుల పోటీ పోయినది అయితే బ్రిటిష్ వ్యాపారస్తులలోనే పోటీ ఎక్కువైనది. లండన్. మార్కెట్‌కు ముందుచేరే తేయాకు నౌకకు బహుమతి ఇస్తామని ప్రకటించడంతో నావికులు నౌకలను చాలా వేగంగా నడిపించే కృషి ప్రారంభమైనది.

అంతే కాదు. బ్రిటన్‌కూ ఇతర కామన్వెల్త్ దేశాలకూ సద్భావ సంబంధాలు పెంపొందడానికి తోడ్పడినది తేయాకు. 19వ శతాబ్దంలో ఆస్ట్రేలియా, న్యూజీలండులకు వలస వెళ్ళిన వారు ఆ దేశాలలో తేయాకును ప్రవేశపెట్టారు. ఈ నాడు తేయాకును ఎక్కువగా దిగుమతి చేసుకునే దేశాలలో ఆ రుండూ పెద్దవి. అదేవిధంగా కెనడాలోనికి తన కార్యాలయాలకు తేయాకును హడ్సన్‌బే కంపెనీపంపించగా అనతి కాలంలో బహుజన రంజనమైన పానీయమైనది తేయాకు దక్షిణాఫ్రికాకు వలస వెళ్ళిన బ్రిటిష్ దచ్చి పౌరులు తేయాకు రుచిని ఆ దేశంలో ప్రవేశపెట్టారు.

కామన్వెల్త్ దేశాలు అరిక వ్యవసాయ మూలకారణాలలో ఒకటి తేయాకు మొత్తం స్వతంత్ర దేశాలన్నింటిలో కలిపి పండే తేయాకు పంటలో వాలుగింట మూడు వంతులు కామన్వెల్త్ దేశాలలో పండుతున్నది అందులో సగం భారత దేశంలో పండుతున్నది. 10 00 000ల మంది తేయాకు పరిశ్రమలో జీవిస్తున్నారు విదేశాలనుంచి భారతదేశం సంపాదించే డబ్బులో అయిదవ వంతు తేయాకు వాణిజ్యంద్వారా లభించుతున్నది ప్రపంచంలో పండే మొత్తం తేయాకులో నాలుగవ వంతు శ్రీలంకలో పండుతున్నది. మలయా సమాఖ్య, కెన్యా, నాటాలండులో కూడా తేయాకు పండుతున్నది

కొమరయ గౌడ్ ఆరోగ్య పరిస్థితి

హైదరాబాదు, జులై 30

గత కార్మికుల సహకారసంఘాల పట రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా జులై 26 నుంచి అమరణ నిరాహార దీక్ష హెచ్చరించిన శ్రీ పి. వి. కొమరయ్యగౌడ్ ఆరోగ్య పరిస్థితి ఇప్పుడు చాలా ఆందోళనకరమైనది. ఆయనకు గా రిరవపడి పోయారు నేడు ఆయనను చూచివచ్చిన వారిలో ప్రముఖులు గీతకార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీ ప్రతాపలింగం గౌడ్ శ్రీ మతి సుమిత్రాదేవి శ్రీ జి. వెంకటస్వామి మొదలైన వారు

మన దేశ ప్రతిష్ఠను నిలబెట్టండి

విదేశాలకు వెడుతున్న విద్యార్థులకు శ్రీమతి మసూమాబేగం విజ్ఞప్తి

హైదరాబాదు జులై 30

విదేశాలకు విద్యాభ్యాసం నిమిత్తం వెళ్ళే భారతీయ విద్యార్థులు తమ దేశ ప్రతిష్ఠను నిలబెట్టడానికి కృషి చేయాలని సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ మసూమాబేగం అన్నారు

హైదరాబాదునుంచి విదేశాలకు ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం గత మంది విద్యార్థులు వెడుతున్నారు. ఆ సందర్భంగా వ్యాపార సంస్థలు రిట్జ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విందు సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ మతి మసూమాబేగం విదేశాలకు వెడుతున్న ఈ విద్యార్థులు తిరిగివచ్చి తమ స్వదేశ పురోభివృద్ధికి పాటుపడాలని హితవు చెప్పారు

రానున్న ఎన్నికలకు 21 కోట్ల ఓటర్లు

ఆగస్టు-అక్టోబరుల మధ్య జాబితా ప్రకటన

న్యూఢిల్లీ జులై 30

రానున్న ఎన్నికలలో ఓటర్ల సంఖ్య మొత్తం 21 కోట్లు వుంటుందని అంచనా 1957 ఎన్నికలలో ఓటర్ల సంఖ్య 19 కోటి 30 లక్షలు

ఇంచుమించు అన్ని రాష్ట్రాలలోనూ నగర ప్రాంతాలలో యింటింటికి తిరిగి ఓటర్ల జాబితాలను యీ సంవత్సరారంభంలో పూర్తిగా సవరించారు. జాబితాలను వివిధ రాష్ట్రాలు ఆగస్టు-అక్టోబరు నెలల మధ్య ప్రకటిస్తాయి.

పోలింగు కేంద్రాల సవరణకార్యక్రమంకూడా యించుమించు పూర్తయింది. నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు మార్పులు ప్రతిపాదించారు. ఎలక్షను కమీషను పరిశీలించి, అవసరమైన మార్పులు చేసి తన ఆమోదం తెలియజేసింది, రిటర్నింగ అధికారులు వాటిలో మరికొన్ని మార్పులు అవసరమని తోస్తే, తిరిగి వాటిని ప్రతిపాదిస్తారు. వాటిని ఎలక్షను కమీషను పునః పరిశీలించి నిర్ణయాలు చేస్తుంది.

ఒక్కవారంలో ఎన్నికలు పూర్తి

ఫలితాల ప్రకటనతో

న్యూఢిల్లీ, జులై 30

రానున్న ఎన్నికలలో పోలింగు కార్యక్రమం అయిదు రోజులలో పూర్తి అవుతుంది. ఆ తరువాత మూడు రోజులలో ఫలితాలు ప్రకటిస్తారు. ఒక ఆదివారంనాడు ఎన్నికల కార్యక్రమాన్ని ప్రారంభించి మళ్ళీ ఆదివారం నాటికి ఆ కార్యక్రమాన్నంతనూ పూర్తిచేయాలని తలపెట్టారు.

పంజాబ్‌లో ప్రీతి, లావోల్ హిమాచల ప్రదేశంలో చీని, పొంగి వంటి మూడు నియోజక వర్గాలలో శీతోష్ణపరిస్థితుల కారణంగా పోలింగ్ ఆలస్యమవుతుంది. అయితే ఆ నియోజక వర్గాలలోకూడా 1962 మే నెలారంభంలో పోలింగు పూర్తిచేయాలని ఎన్నికలసంఘం ఆశిస్తున్నది.

గత ఎన్నికలలో పోలింగు కార్యక్రమం ఫిబ్రవరి 25 నుంచి మార్చి 15 వరకూ అంటే మమారు 19 రోజులు సాగింది. మార్చి 1 నుంచి 25 వరకూ ఫలితాలను ప్రకటిస్తూనే వున్నారు మొదటి ఎన్నికలనాటి పరిస్థితితో పోల్చిచూస్తే, ఇదివాల మెరుగు మొదటి జనరల్ ఎన్నికలలో పోలింగు 1951 అక్టోబరు 25 నుంచి 1952 ఫిబ్రవరి 26 వరకూ వాలుగు నెలలపాటు సాగింది,

తెలుపు, ఎరుపు రంగుల బాలెట్ పత్రాలు

ఎన్నికలకు 5 లక్షల పెట్టెలు

న్యూఢిల్లీ, జులై 30

వచ్చే జనరల్ ఎన్నికలలో పార్లమెంటు నియోజక వర్గాలకు తెల్ల బాలెట్ పత్రాలనూ, శాసనసభా నియోజక వర్గాలకు లేత ఎరుపు బాలెట్ పత్రాలనూ, వాడతారు.

పోలింగు కేంద్రానికి వచ్చిన ఓటరుకు యీ రెండు పత్రాలూ ఇస్తారు. గురుపెట్టే పద్ధతిపై ఓటింగు జరుగుతుంది ఈ రెండు బాలెట్ పత్రాల పైనా అభ్యర్థుల పేర్లూ, చిహ్నాలూ వుంటాయి. పార్టీ పేరు ఉండదు ఓటరు అభ్యర్థి పేరువున్నచోట లేదా చిహ్నం వున్నచోట రబ్బరు స్టాంపుతో గుర్తుపెట్టి, ఆ బాలెట్ పత్రాలను బాలెట్ పెట్టెలో వేస్తారు. పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికలకు రెంటికీ కలిపి ఒక్కొక్క పోలింగు కేంద్రంలో ఒకే బాలెట్ పెట్టె వుంటుంది

గత ఎన్నికలలో ప్రతీ అభ్యర్థికి ప్రత్యేకంగా ఒక్కొక్క బాలెట్ పెట్టె వుండేది. సుమారు 20లక్షల బాలెట్ పెట్టెలను వాడడం జరిగింది మరో 6 లక్షల బాలెట్ పెట్టెలను రిజర్వులో వుంచారు ఇవ్వాడు ప్రవేశపెడుతున్న గుర్తింపు పద్ధతిక్రింద 5 లక్షలకంటే ఎక్కువ బాలెట్ పెట్టెలు అవసరం లేదు.

వెనుక సింగరేణి బొగ్గుగనులు సందర్శించినపుడు గని కార్మికుని దుస్తులు ధరించిన రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్.

దివిసీమ వరదపరిస్థితి

రక్షణచర్యలు

బందరు జులై 30

కృష్ణానది వరదవలన దివిసీమలోని పెదయాదరకు ప్రమాదపరిస్థితి యేర్పడినది ఈ ప్రాంతమును పరిశీలించుటకు జిలా కలెక్టరు డాక్టరు రామ్ కె పేపా, జిలాపరిషత్ అధ్యక్షులు శ్రీమంతు రాజి యార్లగడ్డ శివరామప్రసాద్, పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు పౌరసంబంధాధికారి శ్రీ కె వి భాస్కరరావు, బందరు ఆర్ డి ఓ, ప్రజారోగ్య అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ హనురుదీనేఖాన్, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వెంకట్రామన్, జిలా ఆరోగ్య శాఖాధికారి శ్రీ కామేశ్వరరావు, చల్లపల్లి బి డి ఓ అవనిగడ్డ తహసిల్దారుగారు లాంచీలో పులిగడ్డ, ఎడలంక మొదలగు గ్రామాలు వెళి వరద పరిస్థితిని పరిశీలించారు పశువులకు గురకవ్యాధి తగలడం వలన ఆ వ్యాధి నివారణకు కావలసిన మందులను దివిసీమ ప్రాంతంలో వాడబడుచున్నది.

దివిసీమ పూర్తి పరిశీలనానంతరం పులిగడ్డ బంగళాలో అధికార సంయుక్త సమావేశాన కలెక్టరు ఏర్పాటు చేశారు. తిండి. వైద్య సహాయం పశుగ్రాసం కావాలని నిరాశ్రయులు అధికారులను అడిగారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ మండలి వెంకటకృష్ణారావు ప్రసంగిస్తూ దివిసీమ వరద ప్రాంతం 20 గ్రామాలని అందు 17060 మంది ప్రజలున్నారని ఇంచుమించు అంతకూ తమ యిండ్లను అనిసి, పంటలను కోల్పోయారని వీరందరి కుటుంబాలకు ప్రభుత్వం వివిధరూపాలలో సహాయం చేయాలని, ప్రస్తుతం నిరుపేదలకు పూర్తి రక్షణ కల్పించేందుకు సాంఘిక సంక్షేమ నిధినుంచి విరివిగా విరాళాలు అందచేయాలని కోరారు.

కలెక్టరు యీ వరద ప్రాంతాలలో కావలసిన సత్వర చర్యలు తీసుకొంటున్నారు. అన్ని ప్రాంతాలలోను అధికార్లను నియమించారు. తాను స్వయంగా పరిశీలిస్తున్నారు.

అక్కిడెకు పెన 39 అడుగుల నీరు ప్రవహిస్తున్నది ఇంకా పెరిగే మాదన కనిపిస్తోంది. మేళ్ళ మర్రిలంక, బిరువోలులంక, బొబ్బరలంక, కొతపాలెం, ఎడలంక, పులిగడ్డ మొదలగు గ్రామాలనుండి యింత వరకు సుమారు మూడువేల మందిని సురక్షిత ప్రాంతాలకు చేర్చి వారిని రక్షిస్తున్నారు. రోజుకు 22 బస్తాల బియ్యం వారికి అర్పు చేస్తున్నారు. చల్లపల్లి రాజా యిప్పటికి తమ వ్యక్తిగతంగా 42 బస్తాల బియ్యమును ఉదారంగా నిరాశ్రయులకు దానం యిచ్చారు, వెలండు ప్రాంతీయులకు మరో వెయ్యి రూపాయలు విరాళం యివ్వడానికి నిశ్చయించారు

పెదయాదర వద కరకటకు గండి పడగా దానిని 9 వేల యినుక పిమెంటు బస్తాలతో బలపరిచారు. వరద ఉధృతానికి అవస్తాలు కొట్టుకు పోతున్నాయి ఇంకా 4 వేల బస్తాలు అవసరం తెప్పించారు. 200 మంది కరకట్ట వద కావలా వుంటున్నారు. ఈ ప్రాంతంలోని పంటలు వరదకు పూర్తిగా ఆహుతి అయ్యాయి ముఖ్యంగా మొక్కజొన్న, నువ్వు పంటలు పూర్తిగా పాడైపోయాయి చెరకు కూడా దెబ్బతిన్నది.

గత సంవత్సరంలో ఖనిజాల ఉత్పత్తి

న్యూఢిల్లీ, జులై 30

గత సంవత్సరంలో ఇండియాలో రు. 159 కోటు విలువగల ఖనిజ సంపద ఉత్పత్తి అయింది. 1959లో రు. 140 కోటు విలువ ఖనిజాలు మాత్రకు ఉత్పత్తి అయింది.

గృహ పరిశ్రమగా పెన్సిళ్ల ఉత్పత్తి

యంత్రపరికరాల విలువ రు 100లు

న్యూఢిల్లీ, జులై 30

గృహ పరిశ్రమగా పెన్సిళ్లు తయారు చేయడానికి వీలుగా డెహరాడూన్‌లోని అటవీ పరిశోధనా సంస్థ వారు నూతన పరికరాల తయారు చేశారు ఈ పరికరాల ఖరీదు రు 100 లకు మించదు. ఒక్క వ్యక్తి స్వంతంగా గృహ పరిశ్రమగా గోను (144) పెన్సిళ్ళను 9 రూపాయలలోపు ఖర్చులో తయారు చేయడం దీనితో సాధ్యమౌతుంది

పెన్సిల్ పరిశ్రమలో శిక్షణ పొందగోరే వారికి డెహరాడూన్‌లోని యీ సంస్థ ఉచితంగా శిక్షణ యిస్తుంది.

ఇండియాలో ఏటా పదిలక్షల గోనుల పెన్సిళ్ళకు గిరాకీవున్నది పెన్సిల్ కర్మాగారాలలోనే యీ అవసరమైనన్ని పెన్సిళ్లు ఉత్పత్తి కావడానికి వీలువా. అక్షరాస్యుల సంఖ్య పెరుగుతూన్న దృష్ట్యా, బాకులలో, నమితులలో గృహపరిశ్రమగా పెన్సిళ్ళ తయారీని ప్రవేశ పెట్టి వీలున్నది.

స్వతంత్ర పార్టీ జాతీయ మహాసభ

ఆగ్రాలో నవంబర్ 23 నుంచి

మద్రాసు. జులై 30

భారత స్వతంత్రపార్టీ వార్షిక మహాసభలు నవంబర్ 23 తేదీన నుంచి ఆగ్రాలో జరుగుతాయని ఆ పార్టీ కార్యదర్శి శ్రీ మసానీ నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు. కేంద్ర సంఘ సమావేశం 23 తేదీ నుంచి జరుగుతుంది బహిరంగసభ 27 తేదీ జరుగుతుంది.

పార్టీ ఎన్నికల ప్రణాళిక ముసాయిదాత్రుతి రూపాన్ని పార్టీ కార్యవరం అక్టోబర్ లో ఖరారు చేస్తుందనీ, అనంతరం పార్టీ సభ్యుల చర్చకోసం దాన్ని ప్రచురిస్తామనీ వారన్నారు.

విమాన ప్రయాణాలు

న్యూఢిల్లీ, జులై 30

గత సంవత్సరంలో, (1960) 83 దేశాలకు చెందిన విమాన సర్వీసులలో మొత్తం 11 కోట్ల మంది ప్రయాణం చేశారు.

ఆ సంవత్సరంలో అంతరాతీయ విమానయాన సంస్థలో సభ్యత్వం లేని రష్యా, చైనా, తదితర దేశాల సర్వీసులలో పయనించినవారిసంఖ్య చేరలేదు ఈ సమీక్ష సంవత్సరంలో రష్యా విమానాలలో రెండు కోటి మంది ప్రయాణం చేసినట్లు పోనియట్ విమాన యాన అధికారులు ప్రకటించారు.

ఈ సంవత్సర కాలంలో జరిగిన వివిధ విమాన ప్రమాదాలలోను కలిపి 857 మంది ప్రయాణీకులు మరణించారు.

గోవధ నిషేధానికి నిరసన దీక్షలు

హైదరాబాదు, జులై 30

ఆంధ్రప్రదేశ్‌లో గోవధను నిషేధించాలని కోరుతూ "ఒక రోజు నిరశన దీక్ష" ఉద్యమాన్ని ప్రారంభించారు ఈ ఉద్యమంలో ఇంత వరకూ 134 మంది పాల్గొన్నారు.

పారిశ్రామిక సంబంధాలను క్రమబద్ధం చేసే చట్టాలు

—ఎమ్. జి. రామచందర్

పారిశ్రామిక సంబంధాలను క్రమబద్ధంచేసే చటాలేమిటి? పారిశ్రామిక సంబంధాలను క్రమబద్ధంచేసే చటాలలో ప్రముఖమైనవి రెండు వున్నాయి అవి ఇవి:

(1) భారతీయ ట్రేడ్ యూనియన్ చటం

(2) పారిశ్రామిక వివాదాల చట్టం తదితర కార్మిక చట్టాల లక్ష్యంకూడా మేలైన పారిశ్రామిక సంబంధాలను నెలకొల్పడమే పారిశ్రామిక సంబంధాలు ఒక్క కార్మిక వర్గం వలనే ఏర్పడవు పరిశ్రమల యజమానుల కార్మికులమధ్య ఈ సంబంధాలుంటాయి ఆధునిక పారిశ్రామిక సమాజంలో ఈసంబంధాలు త్రివిధంగా వుంటాయి యజమానులు. కార్మికులు ప్రభుత్వం; మూడు కక్షిదారులు.

సాధారణంగా ఈక్రిందపేర్కొన్న నాలుగు విధాల పద్ధతుల్లో జోక్యం కల్పించుకొంటుంది: (1) పరిస్థితిగతుల విషయమై కనిపించే వ్యత్యాసాలను నిర్ణయిస్తుంది. వ్యత్యాసాలకంటె తక్కువపరిస్థితి గయాలలో కార్మికులను పని చేయించరాదు (2) యజమానుల - కార్మిక సంఘాల మధ్య జరిగే సంప్రదింపులకు వాతావరణాన్ని కల్పిస్తుంది.

(3) సమాజానికి హానికరమైన వివాదాల సందర్భంలో జోక్యం కల్పించుకొంటుంది.

(4) సంఘటిత ట్రేడ్ యూనియన్ల సహకారంతో ఉద్యోగ వివరులను కల్పిస్తుంది.

కొంతమంది యజమానులు కార్మికులు సంఘటితంగా వ్యవహరించకుండా అవరోధాలు కల్పించడం వలనను, ట్రేడ్‌యూనియన్ల సంఖ్య క్రమేణా పెరుగుతూండడం వలనను ప్రజాభిప్రాయాన్ని గణనలోకి తీసుకొని ట్రేడ్‌యూనియన్స్ (1926) చటాన్ని అప్పటి ప్రభుత్వం చేసింది. ఈ చటం అమలులోకి రావడంతో ట్రేడ్‌యూనియన్‌లు వుంజుకొన్నాయి ట్రేడ్‌యూనియన్‌లు సమాజం కావడానికి కూడా ఈ చటమే దోహదం చేసింది ట్రేడ్ యూనియన్‌ల హక్కులు, విధులను ఈ చటం నిర్దేశించింది.

ట్రేడ్‌యూనియన్ ఉద్యమం ఇంకా శైశవావస్థలోనే వుందని అనుకోవలసి వస్తున్నది ఈ కారణం వలనను, ట్రేడ్‌యూనియన్‌లు సంఘటితంగా వ్యవహరించలేని బలహీనత కలిగి వుండడం వలననూ కనీసవేతనాల చట్టాన్ని ప్రభుత్వం చేసింది.

వేతనాలమండలులనుసాపించడం వంటి సౌకర్యాలను ఈ చటమే కల్పించింది ఈ యంత్రాంగాన్ని అరిలోనే సద్వినియోగం చేసుకొని వుంటే పద్ధతి ఫలితాలు కలిగివుండే పని కొంత మంది కావం.

కార్మిక చటాల మాత్రాలు వాటి గత చరిత్ర గురించి శ్రీ వి. వి. గిరి ఇలా వ్రాశారు. ఆధునిక సమాజంలో కార్మిక చట్టాలు అత్యంత ప్రముఖమైన సంచలు. వాటి ఆవిర్భావం ప్రాదుర్భావాలకు అనేక సాంఘిక శక్తులు దోహదం చేశాయి. పరిశ్రమలు పెరిగి వాటిలో పనిచేసే కార్మికులకు హీనమైన స్థితిగతులను కల్పించడం (అంటే వారి ఆరోగ్యం, సంక్షేమం పైన దెబ్బతీసేవి) అట్టి చెడుస్థితిగతులను మార్చుకోలేని అశక్త కార్మికులలో వుండడం ఆ సాంఘిక శక్తులలో ప్రముఖమైనది. కార్మిక చటాలకు ప్రాతిపదికలుగా వుండే సూత్రాలు :

సాంఘికన్యాయం

పరిశ్రమలు వలన కలిగే లాభాలు సౌకర్యాలను, యజమానులు కార్మికుల మధ్య న్యాయంగా పంచిపెట్టే యత్నం, కార్మికుల ఆరోగ్యంపై దెబ్బతీసే అంశాలనుండి కార్మికులకు రక్షణ కల్పించడం;

కార్మికుల నష్ట పరిహార చట్టం ఫ్యాక్టరీల చట్టాలను అమలుచేయడం ద్వారా కార్మికులకు భద్రత కల్పించడం.

సాంఘిక సమానత్వం

గతం, వర్తమానాల దుష్ప్రభావాలను, పరిస్థితులను గణనలోకి తీసుకుని అనుసరించవలసిన ప్రమాణాలను నిర్దిష్టంగా నిర్దేశించాలి మారుతున్న పరిస్థితుల కనుగుణ్యంగా ప్రభుత్వం చటాలను సవరించడం, అందుకు ఉదాహరణ.

(3) సాంఘిక భద్రత:

కష్ట దినాలలో కార్మికులకు సౌకర్యాలు కల్పించడం (సాధారణంగా నిధి కార్మికుల సభ్యత్వ భిన్నావధకం అందుకు ఉదాహరణలు

(4) స్వాభావిక న్యాయం:

శిక్షను విధించే ముందు శిక్షతో సంబంధం వున్న రెండు పక్షాల వారిలోనూ బలహీనమైన పక్షానికి తన వాదం గురించి వివరించుకొనే సౌకర్యాలను కల్పించడం. పారిశ్రామిక సాయాని బంధనల చటం అందుకు ఉదాహరణ

(5) అంతర్జాతీయ సహకారం

అంతర్జాతీయ కార్మిక సంస సమావేశాలు నిర్ణయించిన సంప్రదాయాలను ఆ సంస సభ్య దేశమైనదైనా ధృవీకరించినప్పుడు చట్టాల ద్వారా వాటిని అమలు చేయడం భారతదేశంలోని కార్మిక చట్టాలన్నింటివీ ఈ ప్రాతిపదిక పైనవే చేయడని జరిగింది.

జాతీయ ఆర్థిక వ్యవస్థ

కార్మిక చటాన్నొకదాన్ని చేసే ముందు దేశ ఆరిక స్థితిగతులను దృష్టియందుంచుకోవాలి పనిగంటలు జీతంమీద శలవులు సవరగిహారాల నియమాలకు సంబంధించిన చటాలు ఈసూత్రంపైనవే ఆధారపడివున్నది.

(ఇంకా వుంది)

పంత్రుల పర్యటనలు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఆగస్టు 4 వ తేదీ సా 3 30 గంటలకు బైలుదేరి నందిగామవెళ్ళి అచ్చటి నుంచి విజయవాడ, మచిలీపట్నంలకు వెళ్తారు. ఆగస్టు 7 వ తేదీ ఉదయం 10 30 గంటలకు హైదరాబాదుకు తిరిగివస్తారు.

* * *

ఆహార వ్యవసాయ కార్మికశాఖల మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి జులై 30 వ తేదీ ఉదయం 8 గంటలకు బైలుదేరి కరీంనగరం జిలా హుజూరాబాదు తాలూకాలోని మలంగూర్ వెళ్తారు మెట్‌పల్లి వరంగల్ల మార్గంగా అదేరోజు రాత్రి 11.30 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

ముఖ వర్చస్సు

పెంపొందించుకోవాలని మీకు కుతూహలంగా ఉన్నదా?

మీ ముఖ వర్చస్సును మీరు కూడా పెంపొందింపుకోగలుగుతారు. ఫోరోజోన్ కొన్ని వారాలలోనే ముఖవర్చస్సును ద్విగుణీకృతం చేసి మీ కలలను యదార్థం చేస్తుంది. సౌందర్యానికి అత్యుత్తమ సాధన ఫోరోజోన్! మృదువైన, ఆరోగ్యప్రదమైన వర్చస్సును ఇవ్వడానికై చర్మాన్ని తేలుపచేస్తుందని ఋజువు చేసుకున్న ఫోరోజోన్—మొటిమలు, ముడుతలు, చర్మలోపాలను నిర్మూలించును.

వీటి నుంచే ఈ సౌందర్యసాధనను వాడడం మొదలు పెట్టండి,

Florozone
BEAUTY BLEACH

కమీషనులందరి వదను. అన్ని సోర్సులలోను దొరుకును లేక మా వద్ద నుంచి కూడా పొందవచ్చును

హైజోక్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్
పి ఓ బాక్స్ 1192, బొంబాయి.

సౌవన్నఫౌమా ఆధిపత్యానికి లావోస్ పక్షాల సుముఖత

:(o):

కాంబోడియా వర్గాలద్వారా వెల్లడి

కాంబోడియా, జులై 30

లావోస్ మితవాద నాయకులు ప్రిన్స్ సౌవన్నఫౌమాను ప్రధానిగా ఎన్నుకోటానికి సుముఖంగా ఉన్నటు కాంబోడియా ప్రభుత్వ సన్నిహితవర్గాలద్వారా తెలుస్తున్నది.

లావోస్ జాతీయ కాంగ్రెస్ 15 మంది ప్రతినిధులతో ఒక సంఘాన్ని నియమించి రాజ్యాంగానికి (ప్రత్యేక సవరణలు సూచించవలసినదిగా కోరినట్లు వియన్టైన్ వర్గాలవల్ల తెలుస్తున్నది

ఈ సవరణలు జాతీయసభ అమోదంతో నిమిత్తంలేకుండా చక్రవర్తిని ప్రధానమంత్రిగా ఎన్నుకోటానికి అవకాశం కల్పించాలి

సౌవంగవర్తనా చక్రవర్తికి అధికారాలను అప్పగించి, ప్రధాన మంత్రి పదవిని సౌవన్నఫౌమాను స్వీకరించమని బౌనోం, ఫౌమానోవాన్‌లు కోరనున్నారని తెలుస్తున్నది.

అయితే ప్రిన్స్ సౌవన్న, ప్రిన్స్ సౌఫనోవాంగ్ (పాథెట్‌లావో కమ్యూనిస్టు నాయకుడు) విధించే షరతులపై ఇదంతా ఆధారపడి ఉంది

ప్రిన్స్ బౌనోం, జనరల్ ఫౌమానోవాన్‌లు మితవాదులనుంచి ఎవరిని మంత్రివర్గంలోకి చేర్చుకొనేది సౌవన్నఫౌమాతో చర్చించనున్నారని అధికారవర్గాలవారు అన్నారు.

అయితే పాథెట్‌లావోకు, ప్రిన్స్ సౌవన్న ఫౌమా అమయాయులకు అధికసానాలు లభించవచ్చునని వీరు భావిస్తున్నారు.

జూరిచ్ నిరయాల ప్రకారం ముగురు యువరాజులు ఏకీభావానికి వస్తేనేకాని తాను చక్రవర్తిని పంద్రించనని ప్రిన్స్ సౌవన్నఫౌమా అన్నటు ఫ్రెంచి వార్తాసంస్థ వెలడిస్తున్నది

ఈ సమావేశానికి ముందు బౌనోం తన పేనలను పూర్తిగా తొలగించాలనీ, అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం రక్షణ ఇవ్వాలనికూడా అయన అన్నారు.

మీరు వాషింగన్ వెళినున్నారా అని విలేకరులుప్రశ్నించగా. లావోస్ ప్రధానిగా మాత్రమే వెళినున్నానన్నారు.

పాకిస్తాన్ నుంచి శరణార్థుల వలస

జెపూర్, జులై 29

పశ్చిమ పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాక వరానికి చెందిన అనేకులు రాజస్తాన్ సరిహద్దుల గుండా భారతదేశానికి వలస వస్తున్నటు అధికారంగా తెలుస్తున్నది. ఆ ప్రాంతంలో భద్రత లేనందునకూ అల్పసంఖ్యాకులను పెక్కు ఇక్కటకు గురిచేస్తున్నందుననూ వారు భారతదేశానికి వలస వస్తున్నారట సింధు ప్రాంతంలోని జాకోబాబాద్, హైదరాబాద్ ఖార్పార్కర్‌ల నుంచి ప్రజలు భారతదేశానికి వలస వస్తున్నారు. కరాచిలోని భారతదేశ రాయబార కార్యాలయం వారు జారీచేసిన వలస పత్రాలు వారివద్ద వున్నాయట

బొంబాయిలో విపరీత వర్షం

బొంబాయి జులై 30

నిన్న ఉదయం నుంచీ, రాత్రి వరకూ బొంబాయి నగరంలోను, పరిసరాలలోనూ ఇదివరకు ఎన్నడూ సంభవించనంతటి భారీవర్షాలు కురిశాయి. పలవు ప్రాంతాలన్నీ బందు అయిపోయినవి పాఠశాలలు,కళాశాలలు, కార్యాలయాలు, సినిమాలు మొదలైనన్నీ పల్చగా ఉన్నాయి

ఆదివారం వాతావరణం మెరుగు పడినప్పటికీ అయితే రాబోయే 36 గంటలలో అప్పుడప్పుడు పెనుగాలి లోతాడిన వరాలు కురవ వచ్చునని వాతావరణ సూచనల తెలుస్తున్నది

దంపుడుబియ్యం సహకారసంఘం

నిడుబ్రోలు, జులై 29

పొన్నూరు-నిడుబ్రోలు దంపుడు బియ్యం సహకార గృహపరిశ్రమ సంఘ సర్వసభ్య సమావేశం చేనేత కాసెటి అవరణంలో శ్రీ కొండముడి హనుమంతరావు అధ్యక్షతన జరిగింది.

శ్రీయుతులు అలపాటి గంగయ్య, పుటగుండ భాస్కరరావు, పొత్తూరి వెంకటేశ్వరు కొండముడి హనుమంతరావు కోరబాలవెంకటప్పయ్య తీరకరుగా యెన్నిక అయ్యారు.

అనంతరం శ్రీ కొండముడి హనుమంతరావు అధ్యక్షతను నూతన కార్యకర్తలు సమావేశమై పాలకవర్గానికి శ్రీ కొరటాల వెంకటప్పయ్యను ప్రెసిడెంటుగా శ్రీ పుట్టగుంట భాస్కరరావును కార్యదర్శిగాను ఎన్నుకున్నారు. (మ. వి.)

'నిర్మాణాత్మక కృషి సలపండి'

సంస్కృత భాషాభిమానులకు శ్రీ గోపాలరెడి విజ్ఞప్తి

నెలూరు జులై 30

"సంస్కృత భాషను అలక్ష్యం చేసున్నారు అది ధ్వంసమై పోతున్నదని గోలపెటికంటె దాని ప్రాముఖ్యతనూ గుణ విశేషాలను (ప్రచారం చేయడం ద్వారా సంస్కృతభాషా వ్యాప్తికి కృషిచేయండి" అని సంస్కృత భాషాభిమానులకు పండితులకు కేంద్రమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి విజ్ఞప్తిచేశారు

సంస్కృతాన్ని అభ్యసించడం చాలా కష్టం అన్న ప్రచారాన్నికూడా మానివేయాలన్నారు సంస్కృతాన్ని అభ్యసించాలని అభిలషించే విద్యార్థులను ఈ ప్రచారం నిరుత్సాహపరుస్తుందని అయన అన్నారు

కువైట్ రక్షణ

అరబ్ దేశాల సైన్యాలచే బాధ్యత స్వీకరణ

కైరో, జులై 30

ట్యునీషియా మొరాకో సౌదీ అరేబియాలు కలిసి కువైట్ రక్షణకు సైన్యాలను పంపడానికి అంగీకరించాయి ఈ దళాలు అక్కడికి చేరి బ్రిటిష్ సైన్యాలను విడుదలచేస్తాయి ఈ పని ఆగస్టులో జరుగుతుంది. సెప్టెంబరు 15 నాటికి కువైట్ ప్రాతంత్ర్య రక్షణ బాధ్యతంతా యీ దళాలు వహిస్తాయని అరబ్‌లీగ్ ఉప కార్యదర్శి శ్రీ సయ్యద్ నెఫాల్ మధ్య ప్రాచ్య వార్తా సంస్థకు నిన్న వెల్లడించారు.

గత కొద్ది రోజులుగా అరబ్ లీగ్‌కు చెందిన 10 దేశాల మధ్య జరిగిన సంప్రదింపులవల్ల యీ ఒప్పందం కుదిరింది

టునీషియాకు అరబ్ రిపబ్లిక్ సాయాలు

కైరో జులై 30

ట్యునీషియాకు సహాయంగా ఐక్య అరబ్ రిపబ్లిక్ సాయుధ దళాలను పంపుతున్నట్లు అధికార రీత్యా నేడిక్కడ ప్రకటించారు.

కంచెమేసే చేలు

మద్రాసు జులై 30

మలేరియాను వ్యాపింపచేసే దోమలు సంహారక ఔషధాలనే తిని తీర్చించుకోగలుతున్నాయట ఇది ముఖ్యంగా గుజరాత్ మహారాష్ట్రలోని దోమలలో (ప్రత్యేకంగా కన్పిస్తున్నది

గత 27నుంచి రెండు రోజులుగా యిక్కడ సమావేశమవుతున్న వివిధ రాష్ట్రాలకు చెందిన మలేరియా నివారణ నిపుణులు దోమలు అలవరుచుకున్న ఈ శక్తిని (ప్రతిఘటించే మార్గాలకై అన్వేషిస్తున్నారు

ఈ శక్తిని త్వరలో అదుపులో పెటకపోతే పెరిగే అవకాశం వున్నదని వీరు భయపడుతున్నారు

పూనా ప్రజలకు నెహ్రూ అభినందనలు

పూనా జులై 30

పూనా నగరవాసులు వరదల ప్రమాదాలను అత్యంత ధైర్య సాహసాలతో ఎదుర్కొన కలిగినందుకు ప్రధాని నెహ్రూ పూనా ప్రజలను అభినందించారు నగరంలోని చెత్తా చెదారంచూస్తుంటే బీహారు భూకంపం జ్ఞప్తికి వచ్చిందన్నారు

అనకట్టల వల్ల గ్రామీణ ప్రాంతాలలో వరదలను నివారించటం సాధ్యం కాదనీ. ఇరిగేషన్ కోసం నగర రక్షణకోసం మాత్రమే అనకట్టలు కావాలనీ అన్నారు.

ఎన్నికల నిధిని పెంచాలి

బీహారు కాంగ్రెస్‌కార్యకర్తలకు శ్రీ సంజీవరెడ్డి సలహా

పాట్నా, జులై 30

ప్రజల నుంచి చిన్న చిన్న మొత్తాలను చందాల రూపేణ వసూలు చేసి బీహారు కాంగ్రెస్ తన ఎన్నికల నిధిని పెంచుకోవాలని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడి మున్న ఇక్కడ సూచించారు

అఖిల భారత కాంగ్రెస్ కమిటిపై ధన సహాయానికి ఆధారపడవద్దని కూడా అయన సూచించారు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యకర్త సమావేశంలో అయన ప్రసంగించారు

ఎన్నికలలో పోటి చేసేందుకు నిరయించబడిన కాంగ్రెస్ అభ్యర్థుల నుంచి ఎక్కువ ఫీజును వసూలు చేయాలని కూడా సూచించారు

వెంటనే ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని కూడా అయన అన్నట్లు తెలుస్తున్నది. ఈ ప్రచారాన్ని తనిఖీ చేసేందుకు నిర్వహించేందుకు ఒక ఉప సంఘాన్ని నియమించాలని కూడా సూచించారు

నెహ్రూ ఢిల్లీరాక

న్యూఢిలీ జులై 30

బెంగుళూరు పూనాలను సందర్శించి ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడికి తిరిగి వచ్చేశారు.

అంతర్రాష్ట్ర రహదార్లపై ఒకేచోట పన్ను

:(o):

రవాణాసంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, జులై 30

అంతర్రాష్ట్రీయ రహదారులపై ఒకేచోట పన్నువేసే విధానాన్ని ఆంధ్ర- మదరాసు రాష్ట్రాలు తప్ప మిగిలిన అన్ని రాష్ట్రాలూ ఆమోదించాయనీ, ఈ రాష్ట్రాలు అరవవంతు ఛార్జీని అదనంగా విధిస్తున్నాయనీ, దానిని రద్దు చేయవలసిందిగా కేంద్రం కోరాలని వారు సూచించారు.

భారత దేశంలో నగరాలలో రద్దీ తగ్గించడానికి రోడ్డు, జలమార్గాల రవాణా సలహాసంఘం ఈనాళ యిక్కడ సమావేశమై సిఫార్సులు చేసింది కేంద్ర రవాణా కమ్యూనికేషన్లమంత్రి శ్రీ రాజబహదూర్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

వేగంగా వెళ్ళే శకటాలకూ నెమ్మదిగా వెళ్ళే శకటాలకూ మార్గాలు వేరు చేయడం, లభ్యమయ్యే వనరులకు లోబడి, కొత్తరోడ్డు వేయడం. రద్దీ ఎక్కువగా వుండే సమయాలలో ప్రధాన మార్గాలలో నెమ్మదిగా వెళ్ళే శకటాలు వెళ్ళకుండా చూడడం ఈ మొదలైన సూచనలు ఈ సంఘం చేసింది.

రద్దీ సమస్యలను పరిశీలించి, తగు పరిష్కార మార్గాలు సూచించేందుకు గాను పురపాలక సంఘాలు మునిసిపల్ కార్పొరేషనులూ విభాగాలు యేర్పాటు చేసుకోవాలనీ, యిందుకు కేంద్ర రోడ్డు రవాణా పరిశోధనసంస్థ వలహా కూడా తీసుకోవచ్చునని ఈ సంఘం సూచించింది.

రాష్ట్ర రవాణా ఆరిక సహాయ సంస్థల యేర్పాటును గురించి, రోడు రవాణా పరిశ్రమలకు ఆరికసహాయ మందేటట్టుగా రాష్ట్ర ఆరిక సహాయ సంస్థల చట్టాన్ని కేంద్ర న్యాయ, రవాణా మంత్రిత్వ శాఖలతో సంప్రదించి కేంద్ర ఆరిక మంత్రిత్వశాఖ సవరించాలనీ ఈ సంఘం సిఫార్సు చేసింది.

దేశీయ జలమార్గాలను గురించి గోఖలే సంఘం చేసిన సిఫార్సులనూ వాటిపై తీసుకున్న చర్యనూ ఈ సంఘం పరిశీలించింది.

పడవ ప్రమాదాలను నివారించే విషయాన్ని చర్చించి. ప్రయాణీకులను చేరవేసే అన్ని నాటు పడవలకూ లైసెన్సు లివ్వాలనీ. వాటిని సాలుకోకసారి తనిఖీ చేయాలనీ. నియమావళిని కట్టుదిట్టంగా అమలు జరిపే యంత్రాంగాన్ని పటిష్ట చేయాలనీ ఈ సంఘం సూచించింది

మోటారుబళ్ళ నెంబరు పేటపై (ప్రజాక్షేమం దృష్ట్యా, ఇంగ్లీషులివినే వాడాలనీ. బాంధనీయిమని తోస్తే దేవనాగరిలిపిని కూడా వాడవచ్చునని ఈ సంఘం సిఫార్సు చేసింది.

సౌదీ అరేబియాకు జోర్డాన్ రాజు రాక

మూడు రోజులపాటు సర్వ సమస్యల చర్చలు

అమ్మాన్, జులై 30

అల్జీరియా. కువాయిట్. బిజెర్తా. పాలస్తీనా సమస్యలతోపాటు అరబ్ వ్యవహారాలనుకూడా చర్చించడానికి జోర్డాన్ రాజు హుస్సేన్ నిన్న సౌదీ అరేబియా వెళ్ళారు. ఇక్కడ ఈయన మూడు రోజులపాటు ఉంటారు.

స్వామి సర్వానందజీ అస్తమయం

భారత సాధుసమాజ్ ఉపాధ్యక్షుడు

బొంబాయి. జులై 30

భారత సాధు సమాజ్ ఉపాధ్యక్షుడు స్వామి సర్వానందజీ మహారాజ్ నేటి ఉదయం 4 గంటలకు పరమ పదించారు వారి వయస్సు 65 ఏండు. రాత్రి 10 గంటలప్పుడు ఒక మత సంబంధమైన ఉపన్యాసం ఇచ్చి ఇంటికి తిరిగి వచ్చిన తరువాత వారికి వ్యాధి సంక్రమించింది. నర్సింగ్ హోంకు వెంటనే చేర్చారు. కాని అక్కడే మరణించారు.

భారతదేశానికి జపానురుణం

ఆగస్టు 2 న సంప్రదింపులు

టోక్యో, జులై 31

భారతదేశానికి జపానుఇవ్వనున్న 80 మిలియన్ డాలరు రుణంపై ఆగస్టు 2న భారత - జపాను ప్రభుత్వాల ప్రతినిధులమధ్య సంప్రదింపులు జరుగుతాయి.

భారతదేశానికి ప్రపంచబ్యాంకు ఇవ్వనున్న రుణంలో ఇదొక భాగం. గత జూన్‌లో వాషింగ్టన్‌లో ప్రపంచ బ్యాంకుకు అమెరికా, బ్రిటన్, పశ్చిమజర్మనీ, జపానుల మధ్య ఒప్పందం కుదిరింది

ఆగస్టు 2న ప్రారంభమయే సంభాషణలు రెండువారాలువరుస్తాయి

జపాను ప్రభుత్వం షరతులివి ; భారతప్రభుత్వానికిచ్చే 80మిలియను డాలర రుణం ప్రత్యక్షరుణంగా ఉంటుంది. 1962 మార్చి 31 నాటికి 50 మిలియను డాలరు, 1963 మార్చి 31 నాటికి మిగిలిన 30 మిలియను డాలర్లు ఇస్తుంది.

కాశీలో పాకీవారి సమ్మె

1000 మంది పనిలో చేరిన వివరం

లక్నో, జులై 30

సమ్మె చేస్తున్న కాశీ పాకి పనివారలు వెయ్యిమందికి పైగా నేడు తమ పనులలో (ప్రవేశించినట్లు తెలుస్తున్నది వారానికో రోజు సెలవు కావాలని వీరు కోరగా, పౌర పరిపాలన కార్యక్రమాల వారు పూర్తి సెలవు కోరడం అనుచితమని నగరపాలక సంఘం వీరి కోరికను తోసి పుచ్చిన విషయం పాఠకులు తెలిసినదే.

ప్రతిభగల విద్యార్థికి రు100లు బహుమతి

హైదరాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షునిచే

హైదరాబాద్ జులై 31

తాండూరు ఉన్నతపాఠశాలనుంచి 1959 లో హెచ్ యస్ పరీక్షలు పాసై సర్వప్రథముడుగా ఉత్తీర్ణుడైన చి॥ జి శ్రీనివాసరావుకు హైదరాబాద్ జిలాపరిషతు అధ్యక్షులు డాక్టరు యం. యస్. లక్ష్మీనరసయ్య నూరు రూపాయలు బహుమతినిచ్చారు చి॥ శ్రీనివాసరావు ప్రస్తుతం ఇంజనీరింగు కళాశాల విద్యార్థి

కైరాన్‌పై ఫ్రెంచి విమానాలు

ఇంకా తిరుగుతున్నాయట

ట్యునిస్, జులై 29

ఫ్రెంచి సైనిక విమానాలు కైరాన్ ప్రాంతం మీద నిన్నా నేడూ కూడా విహరిస్తూనే ఉన్నాయని ట్యునీషియా అధికారులు ఆరోపిస్తున్నారు

మధుఘాట్ వద్ద సిల్క్ ఫ్యాక్టరీ

పశ్చిమబెంగాల్ ప్రభుత్వ యోచన

కలకత్తా జులై 30

అంతరాష్ట్రీయ సాయితో తులతూగే ముడిసిల్క్ ఉత్పత్తికై మాలా నగరానికి 8 మైళ్ళ దూరంలోని మధుఘాట్ వద్ద ఒక ఫ్యాక్టరీని నెలకొల్పాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం యోచిస్తున్నది ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి శక్తి 25 వేల పౌండ్లు వుండవచ్చునని అంచనా 48 మంది బాలబాలికలను మాలా సిల్క్ దారాలు వడికే ఫ్యాక్టరీలో శిక్షణ యిప్పించటం గూడా జరిగిందట

రాష్ట్రపతి ఆరోగ్యం

న్యూఢిలీ జులై 31

రాష్ట్రపతి రాత్రి సుఖంగానే నిద్రపోయారు అయన ఆరోగ్యం తృప్తికరంగానే ఉన్నది నాడి రక్త పరీక్షణ సక్రమంగానే ఉన్నాయి అని ఇవాళ ఉదయం గం. 8 లకు వైద్యులు ప్రకటించారు

రాష్ట్రపతి ఆరోగ్యానికి డోర్నకల్‌లో ప్రార్థనలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

డోర్నకల్, జులై 29

ప్రభుత్వోన్నత పాఠశాలలో డోర్నకల్ పౌరులు సమావేశమై రాష్ట్రపతి త్వరగా ఆరోగ్యవంతు లవ్వాలని కోరుతూ ప్రార్థనలు సలిపారు కురాన్‌ను, మృత్యుంజయ స్తోత్రాన్ని పఠించారు ఈ ప్రార్థనా సమావేశంలో డోర్నకల్‌లోని అన్ని సంఘాలవారూ పాల్గొన్నారు.

ఉచితంగా ఆహార విద్యుత్ సౌకర్యాలు

:(o):

1980 నాటికి లభింపచేయగలమని రష్యా కమ్యూనిస్టుపార్టి వాగ్దానం

మాస్కో, జులై 31

రష్యాలోని 20 కోటిమంది ప్రజలకు కావలసిన విద్యుత్, ఇంధన సౌకర్యం. తదితర అవసరాలు 1980 నాటికల్లా సమకూరగలవని రష్యన్ కమ్యూనిస్టు పార్టీ వాగ్దానం చేస్తున్నది.

1980 నాటికి కొన్నివర్గాల ప్రజలకు ఉచిత ఆహారం కూడా లభింపచేయగలమని వీరు వాగ్దానం చేస్తున్నారు.

20ఏండ అనంతరం "శక్తికొలదీ పని, అవసరంకొద్దీ అనుభవం"అనే సూత్రాన్ని అమలుచేయగలమనికూడా వీరు యీ ప్రణాళికలో వివరించారు.

ప్రపంచ కమ్యూనిస్టు చరిత్రలో మైలురాయి అని పేర్కొన్న యీ నూతన కార్యక్రమాన్ని సోవియట్ కమ్యూనిస్టుపార్టి ఇవాళ "ప్రవాద" పత్రికలో ప్రచురించింది.

పెటుబడిదారి విధానంనుంచీ ప్రపంచ మంతటా సోషలిజం అధికారాన్ని కైవశం చేసుకోగలదని యీ నూతన కార్యక్రమంలో అన్నారు.

పోషలిజం అసమానత్వాన్ని, దోపిడీ పద్ధతిని అరికటి, యుద్ధభీతి వహంనుంచి ప్రజలను విముక్తిచేయనున్నది. ప్రపంచమంతటా కార్మికులకు స్వేచ్ఛ సమానత్వం, సుఖసంపదలు కల్పిస్తున్నది అని యీ

మిగతా 2వ పేజీలో

దక్షిణకొరియా సౌహార్ద సంఘం

నేడే ఆగమనం

న్యూఢిల్లీ, జులై 30

వియత్నాంలో దక్షిణ కొరియా రాయబారి నాయకత్వాన వర్యటిస్తున్న సౌహార్ద సంఘం జులై 31 న ఇక్కడకు వచ్చి మూడు రోజులు అగుతారని తెలుస్తున్నది. ఆగస్టు 8 న వీరు నేపాల్ వెడతారు,

వస్త్రాలపై ధరలు ముద్రించే విధానం

విఫలమైందని ఎర్రం సత్యనారాయణ ప్రకటన

హైదరాబాదు, జులై 30

మిలు గుడ్డపై ధరలను ముద్రించే విధానాన్ని పునః పరిశీలించాలని హైదరాబాదు జిలా పౌరసరఫరాల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ ఒక ప్రకటన చేస్తూ విజ్ఞప్తి చేశారు.

టెక్స్‌టైల్ వస్త్రాల ధరలను అదుపులో పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన కృషిని వివరిస్తూ కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీ కె. సి. రెడ్డి చేసిన ప్రకటనను ప్రస్తావించి ధరలను గుడ్డపై ముద్రించే విధానం విఫలమైందనీ తత్ఫలితంగా వస్త్ర పరిశ్రమను అపారం చేసుకోవడం, తీవ్రంగా విమర్శించడం జరుగుతున్నదని శ్రీ ఎర్రం సత్యనారాయణ అన్నారు. బట్టల పౌరసరాల్లో తప్పని వస్త్రాల మిల్లుల యజమానులు ఆరోపిస్తున్నారన్నారు.

ASP/AB8-23

అమూల్ పాల ఆహారములో ఏడు విటమినులు ఉన్నవి

మీ బిడ్డకొక ప్రత్యేకతవుంది...అలాగే అమూల్ పసిపిల్లల పాలఆహారం

నిరాడంబరంగా కాంగ్రెస్ మహాసభలు

:(o):

శ్రీ సంజీవరెడ్డి సూచన

పాట్నా, జులై 30

కాంగ్రెస్ సమావేశాలు వీలైనంత తక్కువ ఖర్చుతో నిరాడంబరంగా జరిగేట్లు చూడాలి అని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న 67వ కాంగ్రెస్ మహాసభ ఆహ్వానసంఘ సభ్యుల సమావేశంలో సూచించారు.

జనవరి 4 నుంచి 7వరకు (రెండు రోజులు కలిపి) మహాసభలు జరగాలనితాను వర్కింగ్‌కమిటికి సూచించదలచినటు చెప్పారు. ఈ మహాసభ పాట్నాలో జరుగుతుంది.

1962 ఎన్నికల సంవత్సరం కాబటి కాంగ్రెసు మహాసభ 4రోజులు జరిగితే చాలన్నారు.

వీలైనంతవరకు ఈ మహాసభ స్వల్ప ఖర్చుతో నిరాడంబరంగా జరగాలన్నారు.

నాలుగు రోజుల సభకోసం 20 లక్షలువెచ్చించడం మంచిపనికాదనీ 10 లక్షలకు మించకుండా చూడాలనీ అన్నారు.

ముఖ్యమంత్రులకు, ఇతర మంత్రులకు ప్రత్యేక వసతులేవీ చేయవలసిన అవసరం లేదన్నారు ఇతర ప్రతినిధులతోపాటు వారు కూడా కుటుంబ సభ్యులాగా ప్రతినిధుల బసలలోనే ఉండాలన్నారు.

5 వేల మంది ప్రతినిధులకు లోజన వసతిసౌకర్యం కల్పించేందుకు ఆహ్వానసంఘం నిశ్చయించిందనీ. ఎన్నికల సంవత్సరంలో అంతమంది ప్రతినిధులు రాకపోవచ్చుననీ, ఇలాంటి వివరాలన్నీ పరిశీలిస్తే ఖర్చు తగ్గించుకోవచ్చుననీ అన్నారు

ఎన్నికల వ్యవహారంతో (ప్రత్యక్ష సంబంధంలేని రాజ్యసభ సభ్యులను విధాన పరిషత్తు సభ్యులను ఉపయోగించుకొని, ఈ ఏర్పాట్లు చురుకుగా జరిపించాలన్నారు.

కాంగ్రెస్‌లోని మునిములను ప్రత్యేక పరిసితులలోనే ముస్లిం సదస్సులో పాల్గొనడానికి అనుమతించవలసి వచ్చిందని శ్రీ రెడ్డి తెలిపారు.

మధురలో జరిగే అఖిలభారత కాంగ్రెస్ సమావేశంలో కాంగ్రెస్ ఎన్నికల (ప్రణాళికను రూపొందిస్తామన్నారు.

అకోఖరులో జరిగే కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో అభ్యర్థుల విషయమై తుదినిర్ణయం చేస్తామన్నారు.

మధ్యాంతర ఎన్నికలలో కాంగ్రెస్ విశేషంగా డబ్బు ఖర్చుపెట్టిదంని స్వతంత్ర పార్టీ చేసి ప్రచారమంతా నిజంకాదన్నారు.

జిల్లా మండల, రాష్ట్రసంఘాలు చేసే సిఫారసులను కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు జాగ్రత్తగా పరిశీలిస్తుందన్నారు.

వరుసగా ఆరేండ్లు రాజ్యసభలోను విధాన సభలోను ఉన్న కాంగ్రెస్ సభ్యులంతా ఓటరముందుకు వెళ్ళి వారి విశ్వాసాన్ని పొందవలసి ఉటుందన్నారు.

ఏ అభ్యర్థిని ఒక నియోజకవర్గం కన్నాఎక్కువ నియోజక వర్గాలలో పోటి చేయనివ్వ మన్నారు,

శ్రీ బిజయానంద పట్నాయక్, శ్రీ పవిత్ర మోహన (ప్రధాన్‌లు రాజులతో పోటి చేయవలసి రావటంవేత (ప్రత్యేకంగా వారికి మాత్రం ఆ అవకాశం ఇచ్చామన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బినోదానంద్ యూ, ఖాదీబోరు అధ్యక్షుడు శ్రీ మహేశ్ (ప్రసాద్ సిన్హాకూడా ప్రసంగించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎ. క్యు. అన్సారీ అధ్యక్షతవహించారు.

ప్రసిద్ధ విద్వాంసులు వేడవరపు జగన్నాథశాస్త్రి కాలధర్మం

ద్రాక్షారామ, జులై 30

గీర్వాణాంధ్రభాషా కోవిదులు, (ప్రముఖ పౌరాణికులూ, సహస్రావధాన మానజీవి అయిన బ్రహ్మశ్రీ వేడవరపు జగన్నాథశాస్త్రి ఇటీవల దివంగతులయినారని తెలువడానికి చింతిస్తున్నాము శ్రీ శాస్త్రి వయస్సు 83 సంవత్సరాలు. వీరికి నలుగురు కుమారులు, 4 నలుగురు కుమారెలు

Printed by K. R. Pattabhiram B.A at the 'Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad and published by K R Nandagopal L.M.E.E. for the Proprietors "Andhra Bhoomi' Editor: P. Nageshwara Rao.

ఫిల్టర్ సిగిరెట్లు అన్నింటిలోనికి

సిమ్లా బహుళ ప్రజాదరణ పొందిన కారణం

అతి చక్కగా పదునుచేయబడిన వాత్యమైన పొగాకు, అతి సున్నితమైన ఫిల్టర్-ఇవే ఫిల్టర్‌తో తాజాగావుండే సిమ్లా సిగిరెట్లు అచ్చమైన పొగాకు రుచి నివ్వడానికి కారణం-సిమ్లా త్రాగండి. ఇతర ఫిల్టర్ సిగిరెట్ల కంటె చాలా ఎక్కువగా సిమ్లా సిగిరెట్లనే ఎక్కువమంది ఎందుకు త్రాగుతున్నారో మీకే అవగతమౌతుంది.